సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 24 అక్టోబర్ 2024 | పేజీలు 15

రేపు పెన్నహోబిలం ఆలయ

# హుండీల ఆదాయం లెక్కింపు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన నగదు కానుకలను రేపు (శుక్రవారం) లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సాకే రమేష్ బాబు తెలిపారు. బుధవారం హుండీల లెక్కింపు వివరాలను ఆలయ అధికారి విలేకరులకు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆలయంలోని ఆరు శాశ్వత హుండీలను 2024 అక్టోబర్ 10వ తేదీ ఉదయం 9గంటలకు లెక్కించనున్నట్లు తెలిపారు. జిల్లా దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో భక్తులు హుండీల్లో సమర్పించిన నగదు లెక్కించనున్నట్లు ఆలయ అధికారి చెప్పారు. హుండీల్లో కానుకలు లెక్కించేందుకు భక్తులకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి పిలుపునిచ్చారు.



పండమేరు పాత బ్రిడ్జిపై

# వాహనాల రాకపోకలు బంద్

**బ్రిడ్జికి మరమ్మతులు చేపడుతున్న నేపథ్యంలో తాత్కాలికంగా మూసివేత**

**ప్రత్యామ్నాయంగా పాత బ్రిడ్జికి ఆనుకుని ఉన్న కొత్త బ్రిడ్జిపై వాహనాల రాకపోకలు కొనసాగింపు**

**వాహన చోదకులు సహకరించి సూచించిన కొత్త బ్రిడ్జిపై రాకపోకలు కొనసాగించాలని అనంతపురం డీఎస్పీ విజ్ఞప్తి**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

అనంతపురం–కదిరి జాతీయ రహదారిపై ఉన్న పండమేరు పాత బ్రిడ్జిను మరమ్మతుల నిమిత్తం వాహనాల రాకపోకలు జరుగకుండా మూసివేస్తున్నట్లు అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మిగతా 2లో

రక్తదానం చేయడమంటే

# పునర్జన్మ కల్పించడమే!



**జిల్లా ఎస్పీ పి.జగదీష్**

- **పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఇటుకలపల్లి పోలీసు స్టేషన్లో రక్తదాన శిబిరం**
- **ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ...**
- **జవాబుదారీతనంగా వ్యవహరించాలని యువతకు పిలుపు**
- **స్వచ్ఛందంగా పాల్గొన్న యువత... 100 మంది రక్తదానం**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రక్తదానం చేయడమంటే పునర్జన్మ కల్పించడమే అవుతుందని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బుధవారం ఇటుకలపల్లి పోలీసు స్టేషన్లో రక్తదాన శిబిరం నిర్వహించారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, కదిరి ప్రాంతాల నుండి యువత స్వచ్ఛందంగా పాల్గొని 100 యూనిట్ల రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ గారు పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఏటా అక్టోబర్ 21 వ తేదీన పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని జరుపుకుం టున్నామన్నారు. సమాజ భద్రత, రక్షణ క్రమంలో పోలీసులు ప్రాణ త్యాగం చేస్తున్నారని... ఆ అమర వీరుల సేవలు, త్యాగాలు స్మరించుకుంటూ సంస్మరణ దినం మరియు వారోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. పది రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టి పోలీసుల సేవలు, త్యాగాలు, దైనందిన విధులు గురించి ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ప్రజలు, విద్యార్థులలో అవగాహన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు చేపడుతామన్నారు. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితుల్లో యువత జవాబుదారీతనంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

మిగతా 4లో



వరద బాధితులకు

# ప్రభుత్వం అండ

**ఉప్పరపల్లిలో నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన కలెక్టర్ డా. వినోద్ కుమార్, ఎమ్మెల్యే పరిటాల సునీత**

**కష్టం వస్తే ప్రభుత్వం ఉందన్న నమ్మకం కలిగించాం -ఎమ్మెల్యే సునీత**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** భారీ వర్షాల వల్ల వచ్చిన వరదలతో తీవ్రంగా నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం అండగా నిలిచింది. బుధవారం సాయంత్రం అనంతపురం రూరల్ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామం వద్దనున్న ఇందిరమ్మ కాలనీలో వరద బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఎమ్మెల్యే పరిటాల సునీత, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. అనంతపురం రూరల్ మండలం

మిగతా 02

# హై అలర్ట్..

- **హగరి చిన్న హగరి, పెన్నా, చిత్రావతి, పండమేరు నదుల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
- **జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురం మేజర్ న్యూస్:** మరో రెండు రోజులు పాటు భారీ వర్షాలు కురువనున్న నేపథ్యంలో జిల్లాలో ప్రవహిస్తున్న హగరి , చిన్న హగరి, పెన్నా, చిత్రావతి, పండమేరు నదులు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నదులు, రిజర్వాయర్ల పరిధిలోని ప్రజలు హై అలర్ట్గా ఉండాలన్నారు. జిల్లాలో మరియు కర్ణాటకలో భారీ వర్షాలు కురుస్తున్నం దున జిల్లాలో చెరువులు, వాగులు, కాలువలు, నదుల సమీపంలోని ప్రజలందరూ చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులు, వాగులు, కాలువలు, నదుల సమీప ప్రాంతాల ప్రజలంతా సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలన్నారు. వరదలో చిక్కుకోకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# అనంత డివిజన్‌లో ముగిసిన అంగన్వాడీ ఇంటర్వ్యూలు

- **జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రశాంతంగా ఇంటర్వ్యూలు**
- **49 పోస్టులకు 161 దరఖాస్తులు**
- **139 మంది హాజరు.. 22 మంది గైర్హాజరు**



**అనంతపురం మేజర్ న్యూస్:** అనంతపురం రెవెన్యూ డివిజన్లోని ఆరు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని మొత్తం 49 అంగన్వాడీ పోస్టులకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశాల మేరకు నగరంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఐసీడీఎస్ పీడీ డాక్టర్ బళ్లారి నున్న శ్రీదేవి, ఆర్డీఓ వసంత బాబు ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. అనంతపురం అర్బన్, అనంతపురం రూరల్, నార్పల, తాడిపత్రి, శింగనమల, ఉరవకొండ ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 49 పోస్టులకుగాను 161 మంది దరఖాస్తు చేసుకున్నారు. 139 మంది ఇంటర్వ్యూకు హాజరుకాగా, 22 మంది గైర్హాజరయ్యారు. ఏడు అంగన్వాడీ మెయిన్ పోస్టులకు 43 మంది దరఖాస్తు చేసుకోగా, 37 మంది హాజరయ్యారు. ఆరుగురు రాలేదు. నాలుగు మినీ వర్కర్ పోస్టులకు 10 మంది దరఖాస్తు చేసుకోగా, అందరూ హాజరయ్యారు.38 ఆయా పోస్టులకు 108 మంది దరఖాస్తు చేసుకోగా..92 మంది ఇంటర్వ్యూకు వచ్చారు. 16 మంది గైర్హాజరయ్యారు. అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు పరిశీలించి, వారికి ఇంటర్వ్యూ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి. పక్కాగా ఇంటర్వ్యూ ప్రక్రియ ముగించినట్లు పీడీ శ్రీదేవి తెలిపారు. సీడీపీఓలు చల్లా లలిత, ధనలక్ష్మి, సాజిదా, ఉమాశంకరమ్మ, భారతి, డిప్యూటీ డీ.ఎం.హెచ్.ఓ సుజాత పాల్గొన్నారు.



రూ.16.75 కోట్ల వ్యయంతో

# బ్రిడ్జి నిర్మాణం

**శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి నియోజకవర్గం పరిధిలోని పెద్దవడుగూరు మండలం లో 16.75 కోట్ల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు.ఆయన మాట్లాడుతూ ఈ బ్రిడ్జి నిర్మాణం పంచాయతీరాజ్ శాఖ,ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన నిధుల కింద నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. చిట్టూరు నుండి పామిడి మీదుగా జిల్లా కేంద్రానికి ప్రధాన రహదారికి వెళ్లే వీరన్నపల్లి, కొండూరు మధ్య నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం లక్ష్యంగా అడుగులు వేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, క్లాస్ –1 కాంట్రాక్టర్ హరినాథ్ రెడ్డి, మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కె. శారదకు పీహెచ్‌డీ ప్రదానం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగరానికి చెందిన కె. శారదకు కామర్స్ విభాగంలో కెరీర్ పాయింట్ యూనివర్సిటీ రాజస్థాన్ ( కోట) పిహెచ్డి డిగ్రీ ప్రధానం చేసింది. ఆమె యాన్ ఎనలైటికల్ స్టడీ ఆన్ ఫ్యాక్టర్స్ ఎఫెక్టింగ్ కస్టమర్స్ విత్ రెఫరెన్స్ టు అడాప్షన్ ఆఫ్ మొబైల్ బ్యాంకింగ్ అన్న అంశంపై డాక్టర్ నిర్మలమ్మ పర్యవేక్షణలో చేసిన పరిశోధనలకు గాను కెరీర్ పాయింట్ యూనివర్సిటీ (కోట) బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ పిహెచ్డి డిగ్రీ ప్రధానం చేసింది. యూనివర్సిటీఅధ్యాపకబృందం, పలువురు ఆమెకుఅభినందనలు తెలియజేశారు.

## వరద బాధితులకు ప్రభుత్వం అండ

▸▸ మొదటి పేజీ తరువాయి

ఉప్పరపల్లి పంచాయతీ పరిధిలోని పలు కాలనీలు వరద నీటిలో మునిగాయి. విషయం తెలుసుకున్న కలెక్టర్, ఎస్పీ, జేసి, పరిటాల సునీత కాలనీలలో పర్యటించి బాధితులను పరామర్శించి, ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వరద బాధితుల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఒక్కో కుటుంబానికి బియ్యం 25 కిలోలు, కంది బేడలు 1కిలో, పామోలిన్ 1 లీటర్, ఉల్లిగడ్డలు 2 కిలోలు, బంగాళా దుంపలు 2 కిలోలు చొప్పున గుర్తించిన 202 మంది వరద బాధితులకు నిత్యవసర వస్తువులను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, తదితరులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ వరద బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ తక్షణసాయంగా వరద బాధిత కుటుంబాలకు అందిస్తున్నామని.. పూర్తిస్థాయిలో వారు నష్టపోయిన వాటిని అంచనావేసి త్వరలో ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటిస్తుందని తెలిపారు. ప్రజలకు కష్టాలు వస్తే చూస్తూ ఉండే ప్రభుత్వం మాది కాదని.. వారిని అన్ని విధాలుగా ఆదుకునేందుకు ఎప్పటికీ ముందు ఉంటుందని తెలిపారు. వరద బాధితులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంత బాబు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మోహన్ కుమార్, డిఎల్డివో లలితబాయి, డిటి మంజునాథ్, ఆర్ఐ సందీప్, సిఎస్డిటీలు ఇంతియాజ్, రామకృష్ణ, వీఆర్వోలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పండమేరు పాత బ్రిడ్జిపై వాహనాల రాకపోకలు బంద్

▸▸ మొదటి పేజీ తరువాయి

కదిరి, ధర్మవరం, రాప్తాడుల నుండీ వచ్చే వాహనాలు ఇక నుండీ సదరు పాత బ్రిడ్జి పక్కనే ఉన్న కొత్త బ్రిడ్జి మీద రాకపోకలు సాగించాల్సి ఉంటుందన్నారు. అనంతపురం నుండీ కదిరి, ధర్మవరం, రాప్తాడుల వైపు వెళ్లే వాహనాలకు మరియు కదిరి, ధర్మవరం, రాప్తాడుల వైపు నుండీ అనంతపురం నగరంలోకి వచ్చే వాహనాల రాకపోకలు పండమేరు కొత్త బ్రిడ్జి మీద సాగించాలని సూచించారు. వాహనాల చోదకులు పోలీసులతో సహకరించి సూచించిన మేరకు ఒకే బ్రిడ్జిపై వాహనాల రాకపోకలు కొనసాగించాలని డీఎస్పీ కోరారు.

## గొర్రెలు, మేకలలో ఉచిత సామూహిక నట్టల నివారణ కార్యక్రమం

### బలమైన, ఆరోగ్యకరమైన పిల్లలు పుట్టాలంటే నట్టల మందు తప్పనిసరి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక బెలుగుప్ప గ్రామంలో 4574 జీవాలకు, ఆవులన్న గ్రామంలో 3890 జీవాలకు యలగల వంక గ్రామంలో 3800 జీవాలకు, కోనంపల్లి గ్రామంలో 3637 జీవాలకు నట్టల నివారణ మందు త్రాగించడంతో పాటు గొర్రెల కాపరులకు 500 సిరంజిలు మందులు తాపు కోవడానికి ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆవులెన్న సర్పంచ్ రామ్మోహన్, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, స్థానిక నాయకులు, గొర్రెల కాపరులు మరియు పశు వైద్య సిబ్బంది ఎర్రి స్వామి, విజయ్ కుమార్, హనిమిరెడ్డి పల్లి ఎర్రి స్వామి, అనిల్, అశోక్ పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ రమేష్ మాట్లాడుతూ గొర్రెలు లేదా మేకల శరీరంలో నట్టలు లేదా నులిపురుగులు ఉన్నట్లయితే పెరుగుదల క్షీణిస్తుంది, విరేచనాలు అవుతాయి, పాల ఉత్పత్తి తగ్గిపోతుంది, తద్వారా పిల్లల మరణాలు ఎక్కువ అవుతాయి. వెంట్రుకలు నిక్కబడుచుకొని చూడటానికి అంద విహీనంగా ఉంటాయి. సులభంగా వ్యాధుల బారిన పడతాయి, కొన్నిసార్లు మరణాలు కూడా సంభవిస్తాయి, చూలు నిలవకపోవడం, ఈసుకుపోవడం ( అబార్షన్లు) సంభవిస్తాయన్నారు. కనుక నట్టల నివారణ మందు గొర్రెలు కాపర్లు అందురు తప్పక తాపించుకొనవలెనని తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సేవలను...

### గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి

### ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, గ్రామస్తులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని ఎంపీపీ వెలిగొండ నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆరోగ్య కేంద్రానికి మంజూరైన నిధులు, చేపట్టిన అభివృద్ధి పనుల పై చర్చించారు. అజెండాలోని అంశాలను కమిటీ సభ్యులు ఆమోదించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. వీలైనంత త్వరలో నూతన భవనం లో చేరాలని వైద్యులకు సూచించారు. అదేవిధంగా రోడ్లు భవనాల అధికారులతో




మాట్లాడి కొత్త భవనం లో ఇంకా మిగిలిన పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. డాక్టర్లు, పావని, వెంకటేష్ నాయక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు జరిగే విధంగా గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాకెట్ల సర్పంచ్ శివమ్మ, స్థానిక నాయకులు రామప్ప, అశోక్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, హెల్త్ సూపర్వైజర్ శేఖర్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

### చీడ పీడ నివారణ చర్యలు : పాల్గొన్న ఉద్యాన శాస్త్రవేత్త యుగంధర్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండల పరిధిలోని బుదిగుమ్మ, రామసాగరం గ్రామం నందు కళ్యాణదుర్గం ఉద్యాన అధికారి ఎం.కృష్ణ తేజ, వై యుగంధర్ ఉద్యాన శాస్త్రవేత్త, (కృషి విజ్ఞాన కేంద్రం) క్షేత్ర స్థాయిలో బుధవారం పర్యటించారు. ఇందులో భాగంగా ప్రస్తుతం అధిక వర్షాలకు ఉద్యాన పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు చీడపీడ నివారణ మరియు యాజమాన్య పద్ధతులు గురించి ఉద్యాన శాస్త్రవేత్త యుగంధర్ రైతులకు వివరించడం జరిగింది. అలాగే ఉద్యాన అధికారి ఎం.కృష్ణ తేజ ఉద్యాన శాఖ అమలు చేసే పథకాల గురించి మరియు ఎవరైతే ఏప్రిల్ తర్వాత అరటి, బొప్పాయి నాటుకొని ఈ పంట నమోదు చేయించుకున్న వారికి ఒక హెక్టార్కు చొప్పున మరియు తైవాన్స్ స్ప్రేయర్లు (హోండా ఫోర్స్ట్రోక్) ఉద్యానశాఖ వారు రాయితీ అందిస్తున్నారని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్కే సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బీటీపీ నుంచి నీటిని విడుదల చేయనున్న ఎమ్మెల్యే అమిలినేని



శెట్టూరు, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ప్రాంత జీవనాడి బీటీపీ ఎగువన కురిసిన భారీ వర్షాలకు పూర్తిస్థాయి నీటితో నిండటంతో గురువారం ఉదయం 10.00 గంటలకు కళ్యాణదుర్గం, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, మాజీ మంత్రి రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు కలిసి బీటీపీ వద్ద గంగమ్మకు జలహారతి ఇవ్వనున్నారు. అనంతరం కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేయనున్నారు. కావున కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని టీడీపీ సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నామన్నారు.

## లత్తవరంలో వేరుశనగ పంట కోత ప్రయోగాలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని లత్తవరం గ్రామ పొలంలో పంట దిగుబడి లెక్కింపు అధికారి ఏవో శుభకర్ రైతుల సమక్షంలో వేరుశనగ పంట కోత ప్రయోగాలకు చర్యలు చేపట్టారు. బుధవారం మండల గణాంకాల అధికారిని హైమావతి, వ్యవసాయ సిబ్బందితో కలిసి వేరుశనగ పంట దిగుబడి మండల వ్యవసాయ అధికారి శుభకర్ లెక్కించారు. గ్రామానికి చెందిన కె. బి నాగరాజు సర్వేనెంబర్ 133 ఏ1.74 ఎకరాల పొలంలో సాగుచేసిన వేరుశనగ పంటను తొలగించి దిగుబడిని లెక్కించారు. 5 లి 5 మీటర్ల విస్తీర్ణంలో ఉన్న వేరుశనగ పంటను తొలగించి లెక్కించగా 1.35 కేజీల దిగుబడి వచ్చినట్లు తెలిపారు. వేరుశనగ దిగుబడి ఆశాజనకంగా లేదని అధికారులు తెలిపారు. పంట సాగు పెట్టుబడులు కూడా దక్కవని బాధిత రైతు అధికారుల వద్ద వాపోయారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ వనకలపాటి లక్ష్మి, గ్రామ మహిళా రైతు రమావత్ సుంకమ్మ, రైతు సేవ కేంద్రం సిబ్బంది గోపాల్ నాయక్, చిక్కన్న పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో పోలీస్ సంస్కరణ వారోత్సవాలు

### విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిఐ శివరాముడు



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండలంలోని కేజీవీబీ పాఠశాల యందు బుధవారం సాయంత్రం పోలీసుల సంస్కరణ వారోత్సవాలను సీఐ శివరాముడు నిర్వహించి విద్యార్థులకు అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎంతోమంది పోలీసులు ప్రజల కోసం, దేశం కోసం ప్రాణాలను సైతం సమర్పించారని, అమరులైన పోలీసులకు వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు, అలాగే సైబర్ క్రైమ్ విషయం మీద అవగాహన కల్పించారు. రాబోయే కాలంలో ఎటువంటి సైబర్ క్రైమ్ సంబంధించినటువంటి ఇబ్బందులు ఎదురైనప్పుడు వెంటనే వారు ఎవరిని సంప్రదిస్తే వారికి న్యాయం జరుగుతుందో ఆ విషయాలను కూలంకషంగా వివరించారు. మీరు కూడా మంచి విద్యాబుద్ధులతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆడపిల్లలు ఏ కోణంలోనూ తక్కువ కాదని మగవారికి సమానంగా మంచి విద్యను అభ్యసించాలని మంచి చదువులు చదివి తల్లిదండ్రులకు మీ పాఠశాలకు మీ గ్రామాలకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని విద్యార్థులను ఉద్దేశించి ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కేజీవీబీ పాఠశాల టీచర్లు, సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బెంచికొట్టాల 2 అంగన్‌వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన సిడిపిఓ నాగమణి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలోని బెంచికొట్టాల 2 అంగన్‌వాడి కేంద్రాన్ని బుధవారం సిడిపిఓ నాగమణి, సూపర్‌వైజర్ కృష్ణవేణి తనఖీ చేశారు. అనంతరం వారు పిల్లల భోజనం, పిల్లల హాజరు రికార్డును పరిశీలించారు. సమయపాలన పాటించాలని, పిల్లల హాజరు పెంచాలని కార్యకర్తలకు, ఆయాలకు తెలియజేశారు.

## పెండింగ్ పంటరుణాలు రెన్యువల్ చేసుకోండి

### - మేనేజర్ జ్యోతిర్మయి ప్రకాష్

కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కుందుర్పి కెనరా బ్యాంక్ బ్రాంచ్ లో వివిధ కారణాలతో ఇంతవరకు 700 మంది రైతుల పంట రుణాలు రెన్యువల్ చేసుకోలేదని అలాంటి రైతులు తక్షణమే పంట రుణాలను రెన్యువల్ చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ జ్యోతిర్మయి ప్రకాష్, ఫీల్డ్‌ఆఫీసార్ యుగంధర్ పేర్కొన్నారు. రెన్యువల్ చేసుకున్న రైతులందరికీ ప్రభుత్వ ఫలాలు వర్తిస్తాయి అని, ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడే ఒకరి అరెస్టు

### రూ. 8 లక్షలు విలువ చేసే 125 గ్రాముల బంగారు నగలు స్వాధీనం

### మీడియాకు వివరాలు వెల్లడించిన అనంతపురం రూరల్ సి.ఐ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడే దొంగను అనంతపురము రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. అతని నుండి రూ. 8 లక్షలు విలువ చేసే 12½ తులాల బంగారు నగలు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఏడాది ఆగస్టు లో సోమలదొడ్డి లో ఉన్న ఇళ్లల్లో దొంగతనానికి పాల్పడ్డాడు. బుధవారము అనంతపురము రూరల్ సి.ఐ ఎన్ శేఖర్ వివరాలను మీడియాకు వెల్లడించారు.

**అరెస్టయిన నిందితుడి వివరాలు:** అగ్రహారము రంగస్వామిఏరంగ, వయస్సు 27 స,,రాలు, తండ్రి లేట్ ఏ రంగన్న, స్వగ్రామం, రాంపల్లి, తుగ్గలి మండలము, కర్నూల్ జిల్లా కు చెందిన వాడని వారు వెల్లడించారు. అతని వద్ద నుంచి రూ. 8 లక్షలు విలువ చేసే 12 ½ తులాల బంగారు నగలు స్వాధీనం చేసుకున్నారు. **నేపథ్యం:** ప్రస్తుతం అరెస్టయిన నిందితుడు అగ్రహారము రంగస్వామి @ రంగ. పాత నేరస్తుడు. ఇతనిపై కర్నూల్ జిల్లా లోని మద్దికేర, తుగ్గలి, పత్తికొండ, డోన్ మరియు అనంతపురము జిల్లాలోని గుత్తి పోలీసుస్టేషన్లో పలు దొంగతనాల కేసులున్నాయి. ఈ కేసులలో నిందితుడు జైల్ కు కూడా వెళ్లొచ్చాడు. **అరెస్టు:** జిల్లాలో దొంగలపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. అనంతపురము రూరల్ డీఎస్పీ టి.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో సి.ఐ ఎన్.శేఖర్, ఎస్సై రాంబాబు ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లు పాండవ, శివ, ఆంజనేయ ప్రసాద్ లు బృందంగా ఏర్పడి పక్కాగా రాబడిన సమాచారంతో ఈ దొంగను స్థానిక బళ్లారి రోడ్డులో అరెస్టు చేశారు. ప్రశంస: దొంగను అరెస్టు చేసిన సి.ఐ ఎన్.శేఖర్, ఎస్సై రాంబాబు ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లు పాండవ, శివ, ఆంజనేయ ప్రసాద్ ల బృందాన్ని అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు అభినందించారు.



### విద్యార్థుల అన్ని రకాల పెండింగ్ బకాయిలను..

# తక్షణమే విడుదల చేయాలి

### అఖిల భారత విద్యార్థి సమాఖ్య డిమాండ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదల చేయాలని ఈరోజు ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా సమితి పిలుపు మేరకు ఉరవకొండ పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి చందు నియోజకవర్గం అధ్యక్షులు హారుణ్ రషీద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ 2100 కోట్లు వసతి దీవెన 1400 కోట్లు పెండింగ్ లో ఉన్నాయి తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు సంబంధించి నాలుగు క్వార్టర్ల రూపంలో డబ్బులు జమ అయ్యేటివి గత సంవత్సరం విద్యార్థులకు కేవలం ఒక క్వార్టర్ మాత్రమే విడుదల అయ్యి మిగతా మూడు క్వార్టర్లు విడుదల కాలేదని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 9.5 లక్షల మంది విద్యార్థులు డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ విద్యను అభ్యసిస్తున్నారు దానిలో ఒక క్వాటర్ ఫీజులు 708 కోట్లు విడుదల చేశారు. మూడు క్వాటర్లకు సంబంధించి దాదాపు 2100 కోట్లు విడుదల చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదల కాక విద్యార్థులకు కోర్సులు అయిపోయినప్పటికీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాల యాజమాన్యులు మీరు ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులకు తెలియజేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక సర్టిఫికెట్లు తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు కూడా రేపు నెల నుంచి డిగ్రీ ఇంజనీరింగ్ పరీక్షలు మొదలవుతున్నాయి. వాటికి గతంలో పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లిస్తేనే మీకు పరీక్షలకు అనుమతి ఇస్తామని కళాశాల యజమానులు తెలియజేస్తున్నారు. గతంలో వైయస్సార్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో విద్యార్థులకు పెద్దపీట వేస్తాను విద్యార్థుల చదువు భవిష్యత్తు అంతా నాదే అని చెప్పిన జగన్ దాదాపు 5 సంవత్సరాలలో 3500 కోట్లు విద్యార్థుల సొమ్ము ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. ప్రస్తుత అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వమైనా గత ప్రభుత్వం మాదిరి విద్యార్థుల దృష్టి ఆలోచించకుండా విద్యార్థుల ఇబ్బందులు వారి సమస్యను గుర్తించి తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వస్తుది దీవెన డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి విద్యార్థుల కష్టాలు తీర్చాలని పేర్కొన్నారు. అదేవిధంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ కళాశాల యాజమాన్యాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ కి వసతి దీవెనకి అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థినికి పరీక్షలు రాసేందుకు అనుమతించాలి అదే విధంగా వారి సర్టిఫికెట్లు కూడా విద్యార్థులకు అందజేయాలని తెలిపారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం కోశాధికారి రాజు, ఉపాధ్యక్షులు లెనిన్ డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇంకుడు గుంతల నిర్మాణానికి దరఖాస్తు చేసుకోండి : ఎంపీడీఓ నిర్మలాకుమారి

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం వ్యాప్తంగా ఆసక్తి ఉన్నవారు ఇంకుడు గుంతల నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ నిర్మలా కుమారి తెలిపారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద నీటి సంరక్షణ పథకంలో భాగంగా వర్షం నీరును నిలువ చేసే ఫారం ఫండ్ నిర్మాణానికి డిప్యూటీ తహశీల్దార్ ప్రకాష్ రావు,ఎంపీడీఓ నిర్మలా కుమారి, ఏపీఓ శ్రీదేవి భూమి పూజను నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ నిర్మలా కుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మండలానికి వేయి ఇంకుడు గుంతలు మంజూరు చేసినట్లు తెలియజేశారు.ఓక్క ఇంకుడు గుంత నిర్మాణానికి 6 వేల రూపాయలు మంజూరు చేయనున్నట్లు తెలియజేశారు. ఇంకుడు గుంతల నిర్మాణానికి ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి,ఈసీ దామోదర్, ఉపాధి హామీ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ అప్డేట్ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థిని, విద్యార్థులు

### - ఏఐవైఎఫ్ రాష్ట్ర సభ్యులు కొట్రేశ్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఆధార్ అప్డేట్ వలన మండలంలోని విద్యార్థి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏఐవైఎఫ్ రాష్ట్ర సభ్యులు కొట్రేశ అన్నారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోట్రెష్ మాట్లాడుతూ కనేకల్ మండలంలో విద్యార్థిని విద్యార్థులకు సంబంధించిన ఆధార్ కరెక్షన్ ను ఏర్పాటు చేయడం జరిగింది. 2008 సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ అయినా విద్యార్థులకు డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ లేకపోవడంతో గతంలో అంగన్వాడీల కేంద్రాలకు పుట్టిన పిల్లల తేదీని సమయాన్ని ఆయా తల్లిదండ్రులు బంధువులు వెళ్లి నమోదు చేయించేవారు. స్కూల్లో పేరు ఒకటి పుట్టిన తేదీ ఒకటి తల్లిదండ్రులు పేర్లు కొన్ని తప్పిదాలు ఉండడంతో ప్రస్తుత ఆదార్ లో ఒకలాగా ఉండడం తో విద్యార్థిని విద్యార్థులకు ఆధార్ లు అప్డేట్ కావడం లేదు అన్నారు. కనేకల్ మండలంలో కనీసం ఒక స్కూల్ నుంచి 50 నుంచి 100 మంది దాకా ఆధార్ అప్డేట్లు ఉన్న విద్యార్థులు పరిస్థితులు ఉన్నాయి. పూర్తి వివరాలు సక్రమంగా ఉంటే తప్ప రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకం కింద వదిలే నగదు తల్లిదండ్రుల బ్యాంక్ అకౌంట్లలోకీ నగదు జమ కాదు ఇలాంటి పరిస్థితుల్లో ప్రత్యామ్నాయంగా అధికారులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు సచివాలయల ద్వారా పుట్టిన తేదీ తల్లిదండ్రుల పేర్లు మార్పులు చూపించాల్సిన పరిస్థితి ఉంది ఒకవేళ వారికి ప్రత్యామ్నాయ చర్యలు చూపించకపోతే కొన్ని ఆన్లైన్ సెంటర్లలో ఫెక్ లింకులతో డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్లు చేయిస్తామని 2 వేలు నుంచి 6వేలు వరకు నగదు వసూలు చేసే సందర్భాల్లో ఉన్నాయి. కనుక రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీటి పైన పూర్తిగా విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. కేవలం ఆధార్ అప్డేట్ విషయంలో మాత్రమే గతంలో ఉన్న వివరాలను పరిశీలించి పుట్టిన తేదీ వివరాలు పంచాయతీ సెక్రెటరీ ఇచ్చేలాగా చర్యలు చేపట్టాలనిఅధికారులను కోరుతున్నామన్నారు.

## పేకాట స్థావరంపై శెట్టూరు పోలీసుల దాడులు

### ఐదుగురు పేకాటరాయుళ్లు అరెస్టు...

### రూ.70,170ల నగదు, 3 బైకులు, 5 సెల్ ఫోన్లు సీజ్



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ ఆదేశాలతో శెట్టూరు పోలీసులు పేకాట స్థావరంపై దాడులు చేశారు. కళ్యాణ దుర్గం డీఎస్పీ రవికుమార్ పర్యవేక్షణలో కళ్యాణదుర్గం రూరల్ సి.ఐ నీలకం ఠేశ్వర్, ఎస్సై రాంభూపాల్ ల ఆధ్వర్యంలో సిబ్బంది బృందంగా వెళ్లి రాబడిన సమాచారంతో శెట్టూరు మండలం కరిడిపల్లి గ్రామ పొలాల్లో బుధవారం దాడులు నిర్వహించారు. ఐదుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. వీరి నుండీ రూ. 70,170ల నగదు, 3 బైకులు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

## భూముల రీసర్వే పై చోళసముద్రంలో గ్రామసభ



**కూడేరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చోళ సముద్రం గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ వడ్డే రమాదేవి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు మండల తహశీల్దారు భూములు రీ సర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతులు, ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మహమ్మద్ బాషా, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, మండల సర్వేయరు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సబ్సిడీ బిందు సేద్య పరికరాలను పరిశీలించిన ఏపీడి ఫిరోజ్ ఖాన్



**కూడేరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చోళసముద్రంలో బుధవారం రైతులకు ప్రభుత్వం సబ్సిడీతో పంపిణీ చేస్తున్న తుంపర్ల, బిందు సేద్య పరికరాలను అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ ఫిరోజ్ ఖాన్ పరిశీలించారు. అనంతరం అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ బిందు, తుంపర్ల, సేద్య పరికరాల వ్యవసాయంలో రైతులు ఎలా ఉపయోగించుకోవాలి అనే వాటిపై అవగాహన కల్పించారు. రైతులకు ప్రభుత్వం ద్వారా రాయితీ పై అందిస్తున్న ఫినోలెక్స్ కంపెనీ తుంపర్ల, బిందు సేద్య పరికరాల నాణ్యతను మరోసారి పరిశీలించారు. వీటిని రైతులు ప్రతి ఒక్కరు అవసరమైన మేరకు జాగ్రత్తగా ఉపయోగించుకుని తద్వారా హార్టికల్చర్, మరియు టమోటా, మిరప తదితర పంటలు పండించుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందని బిందు, తుంపర్ల సేద్యంతో రైతులు నీటి వృధాను అరికట్టవచని, వ్యవసాయంలో రైతులు ఆధునిక పద్ధతులను అవలంబించాలని బిందు, తంపర్ల, సేద్య పరికరాలలో వాడకంతో రైతులు ఎప్పటికప్పుడు మెలకువలు పాటించాలని ఆయన అన్నారు. బిందువు తుంపర్ల సేద పరికరాలను యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని అవసరమైన మేరకు రైతులు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ ఫిరోజ్ ఖాన్ తెలియజేశారు. బిందు, తుంపర్ల సేద్య పరికరాల పంపిణీలో ఏపిడి ఫిరోజ్ ఖాన్, హార్టికల్చర్ అధికారి నెట్టికంటయ్య, ఫినోలెక్స్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్ నాగరాజు, రైతు డేగ. వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాక్షన్ గ్రామాలపై పోలీసుల నిఘా

**తాడిపత్రి మేజర్ న్యూస్:** ఫ్యాక్షన్ గ్రామాలపై తాడిపత్రి రూరల్ పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లో పోలీసులు బుధవారం పర్యటించారు. అందులో భాగంగా వీరాపురం గ్రామంలో డీఎస్పీ రామకృష్ణుడు, రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి సందర్శించారు. ఫ్యాక్షనిస్టులు, వారి అనుచరుల కదలికలపై ఆరా తీశారు. అక్కడి పోలీస్ పికెట్ ను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.





## అనంతపురం నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఆర్.బి పద్మ

• కార్యదర్శిగా పుష్పలత • అత్యంత ప్రతిష్టాత్మకంగా సాగిన ఎన్నికల ప్రక్రియ • విజేతలను ప్రకటించిన ఎన్నికల అధికారి చంద్రశేఖర్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఆర్.బి పద్మావతి ఎన్నికయ్యారు. బుధవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్లో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం తొమ్మిది స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా 246 ఓట్లకు గాను 212 ఓట్లు పోలయ్యాయి. వాటిలో 12 ఓట్లు చల్లనివి కాగా, 200 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికలలో అధ్యక్షురాలిగా ఆర్బీ పద్మావతి, ఉపాధ్యక్షురాలిగా భానులత, ప్రధాన కార్యదర్శిగా పుష్పలత, ట్రెజరర్ గా సంధ్యా అరుణమ్మ, ఈసీ మెంబర్లుగా నారాయణస్వామి, వై శ్రీదేవి, ఆదిత్య దేవి, సీ నాగమణి, కమతం అరుణలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు మెజారిటీతో గెలుపును అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా నర్సుల సమస్యలపై ప్రత్యేకంగా పోరాడుతామని వారి సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి పలువురు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యక్షురాలు ఆర్ బి పద్మావతి(128 ఓట్లు), ఉపాధ్యక్షురాలు బాను లత (108 ఓట్లు), ప్రధాన కార్యదర్శి పుష్పలత (115), ట్రెజరర్ సంధ్యా అరుణమ్మ (87), ఈసీ మెంబర్లు నారాయణస్వామి (134), శ్రీదేవి (132), ఆదిత్య దేవి (120), నాగమణి (111), కమతం అరుణ (104) ఓట్లతో గెలుపొందారు.

## రక్తదానం చేయడమంటే పునర్జన్మ కల్పించడమే!



▸▸ మొదటి పేజీ తరువాయి

హెల్మెట్ లేకుండా స్పీడ్ గా వాహనాలు నడపడం... గంజాయి, మద్యంలకు బానిసలు కావడం మనం చూస్తున్నామన్నారు. దీనివల్ల జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. తల్లిదండ్రుల ఆశలు అడియాశలు చేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో అనంతపురం రూరల్ డీఎస్పీ టి.వెంకటేశ్వర్లు, ఇటుకలపల్లి సి.ఐ హేమంత్ కుమార్, ఎస్సై విజయకుమార్ మరియు జిజీహెచ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## "సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర"పై వ్యాసరచన పోటీలు

జిల్లా ఎస్పీ ఆదేశాలతో విద్యా సంస్థలలో వ్యాసరచనలు, అవగాహన సదస్సులు

పోలీసు సంస్మరణ వారోత్సవాలలో భాగంగా వివిధ కార్యక్రమాలు చేపట్టిన పోలీసులు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఈరోజు వివిధ పాఠశాలలలో వ్యాసరచనలు, అవగాహన సదస్సులు నిర్వహించారు. "సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు జరిపారు. అంతేకాకుండా... సమాజ శ్రేయస్సు, భద్రతల కోసం పోలీసులు అందిస్తున్న సేవలు, త్యాగాలను వివరించారు. పగలు, రేయి అనకుండా అహర్నిశలు శ్రమిస్తూ సంఘ విద్రోహ శక్తులతో పోరాడే క్రమంలో ప్రాణాలు త్యాగం చేస్తుండటం జరుగుతోందన్నారు. పోలీసుల సేవలు, దైనందిన విధులు, త్యాగాలు పట్ల అవగాహన చేసుకోవడం, గుర్తించడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు.

## కష్టపడి పని చేస్తే మీకు ఎంతవరకైనా సహకరిస్తా..

విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు

మున్సిపల్, సచివాలయ, శానిటరీ సిబ్బందితో ఎమ్మెల్యే దగ్గుపాటి

శానిటరీ సిబ్బంది ప్రతిరోజు ఉదయం 5:30 కి ఫీల్డ్ లో ఉండాలి

అనంతపురం నగరపాలక సంస్థను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** మున్సిపల్, సచివాలయ, శానిటరీ సిబ్బంది అధికారులు కష్టపడి పని చేస్తే ఎంతవరకైనా సహకరిస్తానని... విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే మాత్రం చర్యలు తీసుకోమని.. తానే మొదటగా చెబుతానని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆర్.అండ్.బి అతిథి గృహంలో బుధవారం సాయంత్రం మున్సిపల్, సచివాలయ, శానిటరీ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. నగరంలో పరిస్థితులు గురించి ఆయన చర్చించారు. ఇటీవల మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో చాలా సమస్యలు తన దృష్టికి వచ్చాయని.. అక్కడ సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించిందన్నారు. ఇక నుంచి అలాంటి పరిస్థితి ఉండకూడదన్నారు. శానిటరీ అధికారులు, సిబ్బంది ఉదయం ఐదున్నర గంటలకే ఫీల్డ్ లోకి వెళ్లాలని అన్నారు. అధికారులు సచివాల సిబ్బంది సహకారంతో నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడమే మనందరి లక్ష్యమని ఆయన గుర్తు చేశారు. సచివాలయ సిబ్బంది ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యటిస్తూ స్థానిక సమస్యలను గుర్తించాలన్నారు. ఏవైనా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు తన దృష్టికి వస్తే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. విధి నిర్వహణలో మీరు బాగా కష్టపడి పని చేస్తే మీకు ఏ కష్టం వచ్చినా ఎంత దూరమైన వెళ్లడానికి నేను సిద్ధంగా ఉన్నానన్నారు. అదే సమయంలో మీరు నిర్లక్ష్యం వహిస్తూ.. ప్రజలను ఇబ్బంది పడితే కచ్చితంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతపురం నగరపాలక సంస్థను రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో ఉంచే విధంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. మొన్నటి వరకు అనంతపురం నగరపాలక సంస్థ అంటే ప్రజల్లో ఒక చిన్న చూపు ఉండేదని.. అయితే రెండు నెలల నుంచి ఈ మార్పు కనిపిస్తోందన్నారు. ఇకనుంచి ప్రజలు అనంతపురం నగరం అంటే ఒక క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా భావించాలని దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్, మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాధవ్ భాష భద్రం..

స్థాయికి మించి ఆరోపణలు చేస్తే తరిమికొడతాం...

రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలని ఓర్వలేక వైసిపి నేతల ఆరోపణలు...

జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను విమర్శిస్తే మూల్యం తప్పదు

మీడియా సమావేశంలో జనసేన నాయకుల హెచ్చరిక

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**




హిందూపురం మాజీ పార్లమెంటు సభ్యులు గోరంట్ల మాధవ్ తోలు మందంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయటాన్ని జనసేన నాయకులు తీవ్రంగా ఖండించారు. జనసేన జిల్లా అధ్యక్షులు అర్బన్ నియోజకవర్గ ఇన్చార్జ్ టి.సి.వరుణ్ ఆదేశాల మేరకు బుధవారం సప్తగిరి సర్కిల్ జనసేన పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షులు పొదిలి బాబు రావు అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా సహాయ కార్యదర్శి విజయమ్మ మాట్లాడుతూ... గోరంట్ల మాధవ్ హిందూపురము ఎంపీగా ఉన్న సమయంలో దేశస్థాయిలో ఆంధ్రప్రదేశ్ గౌరవ మర్యాదలను నాశనం చేశారన్నారు. ఇతను ఏదో పెద్ద సంఘ సంస్కర్తల కలరింగ్ ఇస్తున్నారని.. ఇతని స్థాయికి మించిన వ్యాఖ్యలు చేస్తూ మరోసారి ప్రజల్లో నవ్వుల పాలు అయ్యారన్నారు. రాష్ట్రంలో ఓవైపు రూ. 4,500 కోట్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు మార్గదర్శకంలో.. ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రతి పల్లెలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగు తుంటే ప్రజల దృష్టిని మరల్చేం దుకు వైసిపి నేతలు పడరాని పాట్లు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో జరుగు తున్న అభివృద్ధి సంక్షే మ కార్యక్రమా లను జర్నించుకోలేక మాధవ్ వెకలి చేష్టలు చేస్తే జనసైని కులు తరిమి కొడతారని.. భాష భద్రం గా ఉంచుకోకుండా ఇంకోసారి స్థాయి కి మించి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని విమర్శిస్తే తరిమి కొడతామని జనసేన నాయకులు గోరంట్ల మాధవ్‌ని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో నగర ఉపాధ్యక్షులు శ్రీ గ్రంధి దివాకర్, జిల్లా కార్యదర్శి శ్రీ ఇండ్ల కిరణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శిలు అవుకు విజయకుమార్, ముప్పురి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, హుస్సేన్, దరాజ్ భాష, నగర కార్యదర్శులు లాల్ స్వామి, విశ్వనాథ్, కుమ్మర మురళి, నగర సహాయ కార్యదర్శులు వల్లంశెట్టి వెంకటరమణ, నెట్టికంటి హరీష్ నారాయణ, ఆకుల అశోక్ వీరమహిళ శరణ్య, నాయకులు ప్రసాద్, సల్మాన్, హిద్దూ, హరికృష్ణ, నజీమ్, రామంజి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు తక్షణ సాయంగా నిత్యవసర సరుకులు పంపిణీ

భారీ వర్షాలు, వరదలపై జిల్లా కలెక్టర్ ముందే అప్రమత్తం చేశారు

- ఆయన ముందు చూపు వలనే నష్టం బాగా తగ్గింది
- జిల్లా కలెక్టర్‌కు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి కృతజ్ఞతలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**



అనంతపురం జిల్లాలో భారీ వర్షాలు వరదలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ముందే అందర్నీ అప్రమత్తం చేయడం వల్ల నష్టం చాలా తగ్గిందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం రూరల్ పంచాయతీలోని ఐదు కాలనీలోకి వరదనీరు రావడంతో ప్రజలు కొంతమేర నష్టపోయారు. ఈ నేపథ్యంలో బాధితులకు బుధవారం రాత్రి అనంతపురం రూరల్ పంచాయతీ గ్రామ సచివాలయం- 2లో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తో పాటు ఎమ్మెల్యే దగ్గుపాటి, ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.బాధిత ఒక్కో కుటుంబానికి బియ్యం 25 కిలోలు, కంది బేడలు 1కిలో, పామోలిన్ 1 లీటర్, ఉల్లిగడ్డలు 2 కిలోలు, బంగాళా దుంపలు 2 కిలోలు చొప్పున ఐదు రకాల నిత్యావసరాలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలు, ఎగువు నుంచి పెద్ద ఎత్తున వరద నీరు వస్తుందని జిల్లా కలెక్టర్ ముందే గుర్తించి అర్ధరాత్రి ఒంటిగంట సమయంలోనే అందర్నీ అప్రమత్తం చేశారన్నారు. అధికారులంతా నిద్రాహారాలు మానేసి సహాయక చర్యలు చేపట్టారన్నారు. దీని వలన చాలా వరకు నష్టం తగ్గిందన్నారు. అనంతపురం రూరల్ పంచాయతీలోని ఐదు కాలనీల్లో కొంతమేర నష్టం జరిగిందన్నారు. వారికి తక్షణస్థాయంగా నిత్యవసరాలు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఇళ్లలో ఏవైనా వస్తువులు పాడైనా లేదా ఇతర నష్టం గురించి అంచనా వేసి వారికి పరిహారం అందిస్తామన్నారు. విజయవాడ వరద బాధితులు ఆదుకున్న తరహాలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లాలో కూడా వరదలు, భారీ వర్షాలపై ముందే అప్రమత్తం చేశారని దగ్గుపాటి అన్నారు. ఖచ్చితంగా బాధితులందరినీ ఆయన ఆదుకుంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివాకర్, తహసీల్దార్ హరికుమార్, ఎంపీటీసీ ఆశాజ్యోతి, సెక్రటరీ శ్రీధర్ రావు, టిడిపి నాయకులు నాని, వార్డు మెంబర్లు సాలమ్మ, గంగాధర్, షేక్షవాలి, మెరి తదితరులు పాల్గొన్నారు.

## అనంతలో కస్టమర్ కేర్ మహోత్సవ్..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** వాణిజ్య వాహన వినియోగదారుల కోసం సమగ్ర కస్టమర్ ఎంగేజ్మెంట్ ప్రోగ్రామ్ అయిన కస్టమర్ కేర్ మహోత్సవ్ 2024ను ప్రారంభించినట్లు భారతదేశ అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్ ప్రకటిం చింది. ఈ కార్యక్రమం 2024 డిసెంబర్ 24 వరకు నిర్వహించబడనుంది. ప్రత్యేకమైన, విలువను పెంచే ఈ కార్యక్రమం అనంత




తో పాటు దేశవ్యాప్తంగా 2500కి పైగా అధీకృత సర్వీస్ అవుట్లెట్లలో నిర్వహిం చబడనుంది. ఫ్లీట్ ఓనర్లు, డ్రైవర్లను కలిసి వారితో సంభాషించేందుకు, వారి అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఇది వీలు కల్పిస్తుంది. ఈ మహోత్సవ్ ద్వారా కస్టమర్లు శిక్షణ పొందిన సాంకేతిక నిపు ణులచే సంపూర్ణమైన వాహన తనిఖీలు చేయించుకోవచ్చు. విలువ ఆధారిత సేవలను పొందవచ్చు. ఇంకా మరెన్నో ప్రయోజనా లను పొందవచ్చు. అంతేగాకుండా డ్రైవర్లు సంస్థ సంపూర్ణ సేవా 2.0 కార్యక్రమం కింద తగిన ఆఫర్లతో పాటు సురక్షిత, ఇంధన-సమర్థవంత డ్రైవింగ్ పద్ధతులపై విస్తృత శిక్షణ పొందుతారని సమస్త ప్రతినిధులు తెలిపారు.

## టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్ వేములపాటికి శుభాకాంక్షలు తెలిపిన జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ టిడ్కో చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అజయ్ కుమార్ వేములపాటిని అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జ్ టి సి వరుణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా వరుణ్ అజయ్ కుమార్ వేములపాటికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడంలో భాగంగా టిడ్ కో చైర్మన్ గా సమర్థవంతంగా అజయ్ కుమార్ వేములపాటి విధులు నిర్వర్తిస్తారని టి సి వరుణ్ ఆకాంక్షించారు. ఆయన వెంట పలువురు జనసేన పార్టీ నాయకులు ఉన్నారు.

## పోలీస్ అమరులకు నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ జేసీ



తాడిపత్రి మేజర్ న్యూస్ : అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో అమరవీరుల స్మరణ దినోత్సవం లో బాగంగా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి బుధవారం పోలీస్ అమరవీరుల స్థూపానికి నివాళిఅర్పించారు. ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎంతోమంది పోలీసులు, భద్రతా దళాలు, ప్రాణాలు కోల్పోయారని వారి వల్లే నేడు దేశం సురక్షితంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్వి రవీంద్రారెడ్డి, మైత్రి మల్లికార్జున రెడ్డి, కార్యకర్తలు జేసీ అభిమానులు పాల్గొన్నారు.

## 13 మంది మహిళలపై దారుణాలకు పాల్పడ్డాడు



పుట్టపర్తి మేజర్ న్యూస్: చిలమత్తూరు మండల పరిధిలోని నల్లబొమ్మలపల్లి గ్రామ సమీపంలో ఇద్దరు మహిళలపై అత్యాచారానికి పాల్పడిన కేసులో మూడవ నిందితుడైన చాకలి శ్రీనివాసులు దాదాపు 11 మంది మహిళలపై దారుణాలకు పాల్పడ్డాడని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న పేర్కొన్నారు. ఈనెల 11వ తేదీ రాత్రి 6 మంది ద్విచక్ర వాహనాలలో వచ్చి అత్తా కోడళ్లపై అత్యాచారానికి పాల్పడిన ఘటనలో మూడవ నిందితుడైన చాకలి శ్రీనివాసులను మంగళవారం మధ్యాహ్నం హిందూపురం సమీపంలోని పూలకుంట వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. లేపాక్షి మండలం కల్లూరు గ్రామానికి చెందిన చాకలి శ్రీనివాసులు హిందూపురం రూరల్ పోలీస్ స్టేషన్ లో దోపిడి మరియు అక్రమ మద్యం రవాణా కేసులలో నిందితుడిగా ఉన్నాడన్నారు. హిందూపురం పరిసర ప్రాంతాలైన బిట్స్ కళాశాల, ఇందిరమ్మ కాలనీ, గుడ్డం బ్రిడ్జి, గుండం చెరువు, చిలమత్తూరు మండలంలోని కనుమ, లయోలా కళాశాల, హిందూపురం రైల్వే ట్రాక్, టేకులోడు, ఆటోనగర్ తదితర ప్రాంతాలలో నేరాలకు పాల్పడ్డారన్నారు. చాకలి శ్రీనివాసులపై రేప్ కేసులతోపాటు దొంగతనాల కేసులలో ముద్దాయిగా ఉన్నాడన్నారు. అత్యాచార ఘటన నిందితుల నుంచి ఎవరైనా ప్రత్యక్షంగా అన్యాయానికి గురై ఉంటే నిందితులపై ఫిర్యాదు చేసేందుకు ముందుకు వస్తే వారికి తగు న్యాయం చేస్తామని ఎస్పీ సూచించారు. జిల్లాలోని పలు ప్రాంతాలలో మహిళలపై చాకలి శ్రీనివాసులు అత్యాచారానికి పాల్పడినట్లు తెలిసిందన్నారు.

# వర్షం..వరి పంటకు తీవ్రనష్టం..

### - గగ్గోలు పెడుతున్న అన్నదాతలు..

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు బుక్క పట్నం చెరువు కింద వరి పంట పూర్తిగా నేల వాలింది. మండలంలోని బుక్కపట్నం, బుచ్చయ్య గారి పల్లి, గూనిపల్లి, కొత్తకోట వివిధ గ్రామాల్లో విస్తారంగా వరి సాగు చేపట్టారు. పెట్టుబడులకు వెనుకాడకుండా రైతులు పంటను సంరక్షిస్తూ వచ్చారు. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలు రైతన్నల పాలిట శాపంగా, గింజ పట్టే సమయంలో వరి పంట నేల వాడడంతో లక్షలాది రూపాయల నష్టం వాటిల్లింది. ఎకరం వరి పంట సాగు చేయాలంటే 20,000 నుంచి 25 వేల రూపాయల వరకు ఖర్చవుతోంది. ప్రస్తుతం వర్షాల వల్ల పంట దెబ్బ తినడంతో పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. వ్యవసాయ అధికారులు స్పందించి పంట పొలాలను పరిశీలించి రైతులకు పరిహార అందించి ఆదుకోవాలని పలువురు కోరుతున్నాను.

### రెండు ఎకరాల్లో పంట సాగు చేపట్ట వర్షాలకు మొత్తం దెబ్బతింది..

తిండి గింజలైన పండించుకుంటే చాలు అనుకుని 50వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టి రెండు ఎకరాల్లో వరి పంట సాగు చేశా. పంట గింజ పట్టే సమయంలో భారీ వర్షాలు నట్టేట ముంచాయి. నేల వాలిన



పంట పూర్తిగా దెబ్బ తిన్నట్లే. వ్యవసాయ అధికారులే పరిహారం అందించి న్యాయం చేయాలి.

**- గడ్డం హరికుమార్ రైతు**

**నష్టపోయిన ప్రతి రైతన్నకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలి**

మండలం పరిధిలో వర్షం కారణంగా పండించిన పంటలను రైతులు నష్టపోయారు ఆ రైతులందరికీ నష్టపరిహారం అందించే బాధ్యత ప్రభుత్వం మీద ఉందని నష్ట పరిహారం అందించి రైతన్నల నాదుకోవాలని తెలియజేశారు

**- బ్యాల అంజి సిపిఐ పట్టణ కార్యదర్శి**

# నగరానికి మహిళా మార్టులు తీసుకొస్తాం : ఎమ్మెల్యే దగ్గుపాటి

- క్యాంప్ కార్యాలయంలో డిఆర్ డిఏ, మెప్మా అధికారులతో సమావేశం
- మహిళా సంఘాల నిధుల విషయంలో అక్రమాలు జరిగితే ఉపేక్షించను
- మహిళలకు ఉపాధి కల్పించడమే మా లక్ష్యం : ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా అనంతపురం నగరంలో మహిళా మార్టులను తీసుకొస్తా మని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడించారు. తన క్యాంపు కార్యాల యంలో బుధవారం డిఆర్డిఏ, మెప్మా అధికారులతో ఆయన సమావేశం నిర్వహిం చారు. పింఛన్ల పంపిణీ అలాగే స్వయం సహాయక సంఘాలకు అందుతున్న రుణాలు వారి జీవన పరిస్థితి ఇతర వాటి గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి ఆరా తీశారు. నియోజక వర్గ పరిధిలో ఎంతమంది స్వయం సహాయక సంఘాల మహిళలు ఉన్నారు.. వారు తీసుకున్న రుణాలు.. అలాగే వారికి అందుతు న్న ఉపాధి.. అన్నింటిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పింఛన్ల పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరిగినా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. అర్హత ఉన్న వారికి మాత్రమే పింఛన్లు అందాలన్నారు. ఎవరైనా అర్హత లేకుండా పింఛన్లు తీసుకుంటున్న వారిని గుర్తించాల న్నారు. పింఛన్ల పంపిణీలో రాజకీయాలకు తావు లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. మరోవైపు స్వయం సహాయక సంఘాలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఇందులో భాగంగా అనంతపురం నగరంలో మహిళా మార్టులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేయాలని సూచించారు. మనం ఏ కార్యక్రమం చేపట్టినా వారికి మెరుగైన ఉపాధి ఆదాయం ఉండేలా చూడాలన్నారు. మరోవైపు కమ్యూని టీ హాల్స్ కావాలని స్వయం సహాయక సంఘాల మహిళలు అడుగుతున్నా రని... ఎక్కడైనా భవనాలు ఖాళీగా ఉంటే వాటిని వినియోగించుకోవాలన్నారు. లేదా ఎక్కడైనా స్థలం ఉంటే అక్కడ భవనాల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనకనుగుణంగానే మహిళ లు ఆర్థిక స్వాలంబన దిశగా అడుగులు వేయాలని దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్ర మంలో డిఆర్ డిఎ పీడీ ఈశ్వరయ్య, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఏరియా కోఆర్డినేటర్ సుభద్ర మ్మ, కమ్యూనిటీ కోఆర్డినేటర్స్, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ముగిసిన అండర్ 17వాలీబాల్ బాల, బాలికల పోటీలు

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** ఎస్జిఎఫ్ అండర్ 17 వాలీబాల్ టోర్నమెంట్ లో భాగంగా మూడవ రోజైన బుధవారం బాలుర విభాగంలో విశాఖపట్నం, చిత్తూరు, గుంటూరు, శ్రీకాకుళం సెమీఫైనల్కు చేరుకున్నాయి. మొదటి సెమి ఫైనల్ మ్యాచ్ విశాఖ పట్నం, గుంటూరు మధ్య జరిగింది. ఇందులో గుంటూరు గెలిచి ఫైనల్ కు చేరుకుంది. రెండవ సెమీఫైనల్ మ్యాచ్ శ్రీకాకుళం, చిత్తూరు మధ్య జరిగింది. ఇందులో చిత్తూరు గెలిచి ఫైనల్ కు చేరు కుంది. గుంటూరు, చిత్తూరు మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా జరిగింది. ఇందులో చిత్తూరు విజేతగా నిలిచింది. గుంటూరు రెండో స్థానంలో నిలిచింది. విశాఖపట్నం, శ్రీకాకుళం మధ్య మూడవ స్థానానికి జరిగిన మ్యాచ్లో విశాఖపట్నం బాలుర జట్టు విజేతగా నిలిచింది. శ్రీకాకుళం జట్టు నాలుగో స్థానంతో సరిపెట్టు కుంది. బాలుర విభాగంలో విజేతల వివరాలు చిత్తూరు ఫస్ట్ ప్లేస్, గుంటూరు సెకండ్ ప్లేస్, విశాఖపట్నం థర్డ్ ప్లేస్, శ్రీకాకుళం ఫోర్త్ ప్లేస్. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలయ్య ఆశీస్సులతో మూడు రోజులుగా జరిగిన ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి బాలబాలికల



వాలీబాల్ పోటీలు ఘనంగా ముగిసాయి. కార్యక్రమంలో హెచ్ఎం సుధామణి ఎంఈఓ గంగప్ప, టోర్నమెంట్ అబ్జర్వర్ రమణ ఆర్గనైజింగ్ సెక్రటరీ సురేష్ కుమార్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ మొరార్చి యాదవ్, ముదిరెడ్డిపల్లి వాస్తవ్యులు మంజునాథ్, బండారు బాలాజీ, మంచాల మారుతి, పల్లా లక్ష్మి కుమార్, ఏసి నాగరాజు, ఓబులేసు, పామిశెట్టి శేఖర్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శివకుమార్, కోశాధికారి రామకృష్ణ, వ్యాయమ ఉపాధ్యాయులు రామాంజనేయులు, ప్రకాష్ రెడ్డి, పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉండేది టీడీపీనే..

**-సభ్యత్వం అంటే జీవితానికి భరోసా**
**-సభ్యత్వనమోదులో ముందుండేలా చూద్దాం**
**-సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పరిటాలశ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** దేశంలో కార్యకర్తలకు అండగా ఉండే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మత్రమేనని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు అంవంపై ధర్మవరం పార్టీ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సభ్యత్వం ఎందుకు చేయాలి, దాని వల్ల ప్రయోజనాలు ఏమిటి అన్న అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూ....టీడీపీలో ఒక కార్యకర్తగా ఉంటే సమాజంలో గౌరవం మాత్రమే కాదని వారికి వ్యక్తిగతంగా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని, మన పార్టీ సానుభూతి పరులుగా ఉన్నగా వారు కూడా సభ్యత్వం తీసుకునేలా చొరవ తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో టీడీపీలో ఏవైనా నామినేటేడ్ పదవులు కావాలన్నాలేక స్థానిక సంస్థలో అవకాశం ఇవ్వాలన్న సభ్యత్వ నమోదు కచ్చితంగా ఉండాలన్నారు. టీడీపీలో వంద రూపాయిలు కట్టి సభ్యత్వం నమోదు తీసుకుంటే రూ.5 లక్షల వరకు బీమా సౌకర్యం ఉంటుందని పరిటాలశ్రీరాన్ వివరించారు.గతం లో రూ.2లక్షలు ఉన్న దానిని రూ.5 లక్షలు వరకు పెంచడం జరిగిందన్నారు.కుటుంబపెద్దకు ఏదైనా అనుకోకుండా ఇబ్బందికలిగితే వారి పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా విద్యనందించే బాధ్యత కూడా టీడీపీ తీసుకుంటుందన్నారు. కావున సభ్యత్వ నమోదులో ధర్మవరం నియోజకవర్గం ముందుండేలా చూద్దామని పరిటాలశ్రీరామ్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కమతంకాటమయ్య, చిగిచెర్ల ఓబిరెడ్డి, చింతలపల్లి మహేశాచౌదరి, కుణుతూరు వేణుగోపాలరెడ్డి, పరిశేసుధాకర్, పురుషోత్తంగౌడ్, భీమనేని ప్రసాదా నాయుడు, మాధవరెడ్డి, మారుతి రెడ్డి, నాగూరుస్సేన్, రాళ్ళ పల్లిషరీప్, అత్తరరహీంబాషా, అంబటిసనత్,మేకల రామాంజి, బొట్టుకిష్ట, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన పంటల వివరాలు ప్రభుత్వానికి అందజేస్తాం

**- తహశీల్దార్ నటరాజ్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం మండల పరిధిలోని, పట్టణంలోని ఈ నెల 23వ తేదీన కురిసిన అధిక వర్షానికి మండల పరిధిలోని పలు గ్రామాలను తీవ్ర నష్టాన్ని చవిచూశాయి, వాటిపై నష్ట పరిహారం కొరకు నివేదికలను తయారుచేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందని తాసిల్దార్ నటరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని దర్శనమలలో నారాయణ నాయక్ శాంతమ్మల ఐదు ఎకరాల ద్రాక్ష తోట పూర్తిగా నష్టపోయారని, దాదాపు 20 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మల్లా కాలువలో ఒక ఎకరా మొక్కజొన్న పంటలో భయపరెడ్డి 30 వేల రూపాయలు నష్టపోయారని, రేగాటి పల్లి గ్రామంలో 10 ఎకరాల వేరుశనగ పంటలో రెండు లక్షల వరకు రాజశేఖర్ అనే రైతు నష్టపోయారని తెలిపారు. అదేవిధంగా గోట్లురు గ్రామంలో కమతం గంగన్న రెండు ఎకరాల వరి పంటను పూర్తిగా నష్టపోయారని తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని పలు వార్డులలో



హ్యాండ్లూమ్ అధికారి శ్రీనివాస్ నాయక్ తో పాటు తాను కూడా చేనేత కార్మికుల ఇళ్లల్లో మగ్గాలలో నీరు చేరిన వాటిని కూడా పరిశీలించడం జరిగిందని తెలిపారు. తదుపరి నష్టపరిహారంలో భాగంగా నివేదికలను తయారుచేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందని, ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం వచ్చిన వెంటనే అందరికీ పంపిణీ చేస్తామని వారు తెలిపారు.

## ఓపెన్ హౌస్ నిర్వహించిన రూరల్ పోలీసులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్లో అమరవీరుల వారోత్సవాల్లో సందర్భంగా మూడవరోజు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రూరల్ ఎస్సై శ్రీనివాసులు. తెలిపారు. ఈ సందర్భంగా స్టేషన్ కు పోతుకుంట గ్రామంలోని హైస్కూల్ విద్యార్థులను పిలిపించి పోలీసుల యొక్క బాధ్యతలు, విధులు, వివిధ రికార్డులను రాయు తీరు, వివిధ చట్టాల గూర్చి తెలియజేశారు. అదేవిధంగా స్టేషన్లో ఉన్నటువంటి గదులను, కంప్యూటర్ సెక్షన్లను, పోలీసులు చేసే విధులును విద్యార్థులకు వివరించారు. పోలీస్ స్టేషన్లో గల విహెచ్ఎస్ఎఫ్ సెట్ ఉపయోగించుట, శాంతి భద్రతలను అదుపులో పోలీసుల పాత్ర అన్న విషయాలను వివరించడం జరిగిందన్నారు. తదుపరి పోలీస్స్టేషన్లో గల పరికరాలను చూపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాను బాధితులను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటాం

**- ఆర్డీవో మహేష్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** తుఫాను బాధితులను ఆదుకునే విధంగా ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని బాధితులను తప్పక ఆదుకుంటామని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన కురిసిన భారీ వర్షానికి నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇందులో ముదిగుబ్బ ఏడు, చెన్నై కొత్తపల్లి 19, కనగానపల్లి ఐదు రామగిరి ఎనిమిది మొత్తము వెరసి 39 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. అదేవిధంగా పంటల విషయంలో చెన్నై కొత్తపల్లి 62 ఎకరాల 49 సెంట్లు, కనగానపల్లి లో 215 ఎకరాలు, రామగిరి లో 95 ఎకరాలు వెరసి 380 ఎకరాల 68 సెంటు పంట నష్టం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ముదిగుబ్బ మండలంలో పొడ రాళ్లపల్లిలో 32 గొర్రెలు, రామగిరి లో ఒక ఆవు వెరసి 33 పశువులు మృతి చెందడం జరిగిందని తెలిపారు. వీటిపై నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందని వారు తెలిపారు.

## యువకుడి బలవన్మరణం

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వేణుగోపాల్ కాలనీకి చెందిన యువకుడుయువకుడు బలవన్మరణం కు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... మండల కేంద్రంలోని వేణుగోపాల్ కాలనీలో నివాసం ఉండే వెంకటేష్ రాత్రి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. పరిసరాల ప్రజలు గమనించి సమాచారం ఇచ్చారని తెలిపారు. యస్.ఐ మక్బూల్ భాష సంఘటన స్థలాన్ని పరిశీలించి భౌతికకాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అమరుల త్యాగాలు మరువలేనివి





**ధర్మవరం మేజర్ న్యూస్:** అమరులైన త్యాగాలను మరవకూడదని టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. అమరవీరుల స్మారక ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు బుధవారం పట్టణం లోని కొత్తపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో తిరుపతి వద్ద స్మగ్లర్ల చేతిలో మృతిచెందిన బిల్లే గణేశ్ సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్లేగణేశ్ చిత్రపటానికి టూటౌన్ సీఐ రెడ్డప్ప, 14వ బెటాలియన్ ఆర్ఐ ప్రదీప్ కుమార్, కుటుంబసభ్యులు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధులు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భం గా సీఐ మాట్లాడుతూ... దేశరక్షణ భద్రత కోసం ఎంతో మంది పోలీసులు అమరు లయ్యారన్నారు. వారి త్యాగాలను మనమందరం ఈ రోజు స్మరించుకుంటూ మమన ప్రాంతానికి చెందిన కానిస్టేబుల్ బిల్లేగణేశ్ కూడా విది నిర్వహణలో ప్రాణాలు అర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పద్మావతి, పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మా సమస్యలను పరిష్కరించండి

**-కమిషనర్‌కు విన్నవించిన పారిశుద్యకార్మికులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** మా సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్కుమార్కు పారిశుద్యకార్మికులు విన్న వించారు. ఈ సం దర్భంగా మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులువెంకటేశ్, లక్ష్మీనారాయణలు కమిషనర్తో మాట్లాడారు... కరోనా సమయంలో తీసుకున్న కార్మికు లందరినీ ఆప్కాస్లో చేర్చాలని, పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని, చనిపోయిన కార్మికులకు ఎక్స్రేషియాను వెంటనే చెల్లించాలని కోరారు. అదేవిధంగా చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,, స్థానిక 3 డివిజన్లో మస్టర్ పాయింటును ఏర్పాటుచేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సమస్యంరను కూడా పరిష్కరించాలన్నారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కార్మికులు కమిషనర్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణ, కో కన్వీనర్లు అయూబ్ ఖాన్, ఎల్ ఆదినారాయణ, మున్సి పల్ కార్మికసంఘం నాయకులు ముకుంద, బాబు, లక్ష్మీఓబుళేశు తదితరులు పాల్గొన్నారు.

## జూడో పోటీలలో విజేతకు సన్మానం



**రామగిరి మేజర్ న్యూస్:** జాతీయస్థాయి జూడో పోటీలలో మెడల్ సాధించిన విద్యార్థి జయసింహా కు బుధవారం నసన కోట పాఠ శాల ప్రధానో పాధ్యా యురాలు, పాఠశాల ఉపా ధ్యాయని ఉపాధ్యాయులు ఘనంగా సన్మా నించారు . స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు గుజరాత్‌లో జరిగిన 14 జూడో జాతీయస్థాయి పోటీలలో -25కేజీల విభాగంలో జయసింహా కాంస్య పథకం సాధించాడని పీడీ చామంతి తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు అని పీడీ చామంతి తెలియజేసారు..

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలో ఉన్న ఎస్సీ బాయ్స్ హాస్టల్ నందు ఏఐఎస్ఎఫ్ నూతన గోరంట్ల మండల కమిటీని ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ రెడ్డి అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మల్లికార్జున్, మండల ప్రధాన కార్యదర్శిగా సురేంద్ర, మండల ఉపాధ్యక్షులు గా అభిషేక్, వెంకీ మండల సహాయ కార్యదర్శులుగా మోహన్ నాయక్, చరణ్ ను ఎన్నుకోవడం జరిగింది. వీరితోపాటు 15 మందితో కౌన్సిల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన నాయకులు మాట్లాడుతూ గోరంట్ల మండల వ్యాప్తంగా ఉన్న విద్యార్థంగా సమస్యల పరిస్కారం కోసం పాటుపడతాం అని తెలియజేశారు.

## సాంకేతిక విజ్ఞాన అంశాలపై అవగాహన సదస్సు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : పోలీసుల అమరవీరుల దినోత్సవం లో భాగంగా జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పై, ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన పోలీసు లు.నిత్య మన కళ్ళ ఎదురుగా జరిగే ( సైబర్ క్రైమ్స్,) సాంకేతిక అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి. మండల కేంద్రంలోని ఉన్న కేజీబీవి విద్యాలయంలో ఎస్సై ఆధ్వర్యంలో నిత్యం సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్ వల్ల జరుగుతున్న నష్టాల వల్ల, ఇబ్బందులు పాలవుతున్న ప్రజలును దృష్టిలో ఉంచుకుని ఈ సందర్భంగా పలు సాంకేతిక అంశాలు పై విద్యార్థులకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ నిత్యం ఐఫోన్ల ద్వారా, దుండగులు పాల్పడుతున్నప్పటికీ, ఆన్లైన్ మోసాలు ఘరానా మోసాలు ఎన్నో జరుగుతున్నాయి. ఇలాంటి సాంకేతిక అంశాలపై విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ఈ అవగాహన సదస్సులో జమిదార్ గంగన్న, పోలీసులు కృష్ణారెడ్డి, నగేష్, నాగరాజు, మల్లికార్జున, కేజీబీవీ విద్యాలయ ప్రిన్సిపాల్ శిల్పా, సిబ్బంది తారా దేవి, పద్మజా, గిరిజ, కవిత, సురేఖ, ఎస్. కేశమ్మ, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## గుడ్‌విల్ కింద మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణం

### – నేడు పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో వ్యాపారస్తుల సమావేశం

తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణంలోని స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ఖాళీ స్థలం, పుట్లూరు రోడ్ లోని ఖాళీ స్థలం ( ఒకప్పటి ఆలీ డాక్టర్ ఉన్నటువంటి స్థలం ) లో మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంప్లెక్స్ నిర్మాణం అనంతరం గుడ్ విల్ పద్ధతిలో వేలం వేసి బాడుగకు ఇవ్వనట్లు తెలిపారు.ఈ విషయంపై పలువురు అభిప్రాయ సేకరణలు చర్చించుటకు నేడు గురువారం సాయంత్రం 4:30ని స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ సమీపాన సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పట్టణంలోని వ్యాపారస్తులు, ప్రముఖులు, ప్రజలు హాజరుకావాలని ఆయన కోరారు.

## కల్వర్టుకు మరమ్మతులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని దొడగట్ట – బాధనహాల్ కు వెళ్లే ప్రధాన రహదారిలో కొన్ని రోజుల క్రితం కల్వర్టు కూలిపోవడం జరిగిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో టిడిపి సీనియర్ నాయకుడు కాదలూరు మోహన్ రెడ్డి , దొడగట్ట రామాంజనేయులు చొరవ తో తహసిల్దార్ అనిల్ కుమార్ తో కలిసి మరమ్మతులు పనులు చేయించారు. ఈ సందర్భంగా శర వేగంగా కల్వర్టుకు బుధవారం ఎట్టకేలకు మరమ్మతులు చేసారు. స్థానిక రైతుల విన్నపం మేరకు త్వరత గతిన పనులను మరమ్మతులు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రఘునాథ్, సచివాలయ ఇంజనీర్ సురేష్ రెడ్డి , వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## పనుల్లో కూలీల హాజరు మరింత పెంచాలి

### – క్లస్టర్ ఏపీ డి జ్యోతి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఉపాధి కూలీల హాజ రు పెంపుపై టెక్నికల్, ఫిల్డు సిబ్బంది మరిం త దృష్టి సారించాలని పుట్టపర్తి క్లస్టర్ ఏపిడి జ్యోతి పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం లో ఓడిసి, అమడ గూరు మండలాల టెక్నికల్, ఫిల్డు సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఏపిడి జ్యోతి మాట్లా డుతూ పండ్లతోటల పెంపకం కోసం ఓడిసి మండలంలో 318 ఎకరాలు, అమడగూ రు 52 ఎకరాలు మంజూరైనట్లు తెలిపారు. పండ్ల మొక్కల పెంపకానికి ఫిట్టింగ్ పనులు పూర్తి చేయించి, ఈనెల 31 లోగా మొక్కలు నాటించాల ని ఏపిడి స్పష్టం చేశారు. అలాగే క్లస్టర్ వ్యాప్తంగా ఉన్న 27,028 కూలీ లకు గాను కేవలం 6843 కూలీలు మాత్రమే పనులకు హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్, ఏపిడి అసిస్టెంట్ ప్రతాప్ రెడ్డి , ఏపీఓ సుధా కర్, అమరావతి, ఈసీ ఆంజనేయులు, ఆనంద్, టెక్నికల్ అసిస్టెంట్లు రాజారెడ్డి, చంద్రారెడ్డి, హనుమం త రెడ్డి, రాజేంద్ర , ఫిల్డు అసిస్టెంట్లు హాజరయ్యారు.



## మామిళ్ళకుంటలో మౌలిక వసతులు కల్పించండి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** కొత్తచెరువు మండల పరిధిలోని మామిళ్ళకుంట దళితవాడలో మౌలిక వసతులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం కొత్తచెరువు ఎంపీడీవో కు బుధవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలో నీదళిత కాలనీలో మురుగునీరు తొలగించి, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, శాస్త్ర సాంకేతికంగా అభివృద్ధి చెందిన నేటి కాలంలో కూడా ఎస్సీ కాలనీ పరిశుభ్ర విద్యుత్ సౌకర్యం సౌకర్యం కల్పించకపోవడంపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థ లేక కాలనీలో మురుగునీరు ప్రవహిస్తుందని దాంతో కాలనీ అంతా దుర్గంధ భరితంగా మారిందని తెలిపారు. విద్యుత్ సౌకర్యం లేక రాత్రివేళల్లో కాలనీలో అంధకారం నెలకొందని దాంతో వృద్ధులు పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వ్యవసాయ మహిళా కార్మిక సంఘం ప్రతినిధులు , జిల్లా నాయకులు కాలనీలో పర్యటించి కాలనీ వాసులతో సమస్యలను తెలుసుకొన దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. ఇప్పటికే ఈ సమస్యలపై సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించామని కాలనీవాసులు విజ్ఞప్తి చేసిన పరిష్కారం కాలేదని తెలిపారు. ప్రత్యేక శ్రద్ధ చూపి తక్షణం పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు. ప్రధానంగా కాలనీలో సుమారు 10 సంవత్సరాల క్రితం వేసిన రోడ్లు కావడంతో గుంతలుగా ఏర్పడి వర్షపు నీరు నిలిచయని. విద్యుత్ లైన్ లు ఉండి కూడా వీధి దీపాలు లేకపోవడంతో వృద్ధులు పిల్లలు వికలాంగులు ఆ సౌకర్యాలకు గురి అవుతున్నారని, స్పందించిన ఎంపీడీవో మాట్లాడుతూ మురుగు నీరు రెండు రోజుల్లో తొలగించి , వీధిలైట్లు ఏర్పాటు చేసి శాశ్వతంగా మురుగునీరు పరిష్కారం కోసం పది రోజుల్లో ప్రణాళికలు సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న ,జిల్లా కోశాధికారి సాకే వెంకటేశులు, కార్మిక కర్షక భవన్ ఆఫీస్ కార్యదర్శి సిద్దు ,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మహిళా కార్మిక సంఘం కార్యదర్శి రమాదేవి , కాలనీవాసులు కామాక్షి , లక్ష్మక్క , పోతక్క , చిన్న నాగమ్మ , గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు అవగాహన



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్లో బుధవారం పోలీసుల అమరవీరుల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై లింగన్న నిర్వహించారు. గోరంట్ల మండలం గుమ్మయగారిపల్లి ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎన్సిసి విద్యార్థులుఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసుల అమరవీరుల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా పోలీస్ అమరవీరుల త్యాగాలపై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. అనంతరం పుట్టపర్తి రూరల్ స్టేషన్లో రికార్డులను ఏ విధంగా వినియోగిస్తారు, రౌడీ షీటర్లు, ఎఫ్ ఐ ఆర్, స్టేషన్లోని రికార్డులు అరెస్ట్ అయిన వారి వివరాలు, కేసు పెండింగులు విషయా లపై వారికి అవగాహన కల్పించారు. అదేవిధ,ంగా వి హెచ్ ఎస్ సిస్టం గురించి క్లుప్తంగా వివరించారు. నలుగురు విద్యార్థినులతో విహెచ్ఎస్ మిషన్ ద్వారా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకు ఒకేసారి సమాచారం ఇవ్వచ్చునని, ఏదైనా దొంగతనం కానీ, లేక అక్రమ రవాణా జరుగుతున్న సమయాల్లో ఒకేసారి జిల్లా అంతటికి సమాచారమిచ్చి నిందితులను గుర్తించవచ్చునని విద్యార్థులకు తెలిపారు. తులత ఎస్సై అందులో మాట్లాడి అనంతరం రిపీటర్ ద్వారా నలుగురు విద్యార్థులను మాట్లాడించారు.

అనంతరం స్టేషన్లోని సెల్ గదులు, మ్యాపలు, 9.2 పిస్టల్ గన్ ఏ విధంగా వినియోగించాలి. దానిని వినియోగిస్తే ఏ విధంగా పనిచేస్తుందని తెలియజేశారు. పోలీస్ క్యాదర్లు, తదితర అంశాలపై విద్యార్థులకు క్లుప్తంగా వివరిం చారు. ఈ సందర్భంగా ఎస్ఐ లింగన్నను విద్యార్థులు పలు ప్రశ్నలను అడుగగా వాటిని నివృత్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ రిపీటర్ ద్వారా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ ప్రసాద్,భరత్ సిబ్బందితోపాటు ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎన్సిసి అధ్యాపకురాలు జరీనా బేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వంతో పార్టీ బలోపేతం

### – జిల్లా టిడిపి అధ్యక్షుడు వడ్డే అంజనప్ప



**హిందూపురం మేజర్ న్యూస్:** టిడిపి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం పార్టీ బలోపేతానికి ఎంతగానో దోహద పడుతుందని శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షుడు వడ్డే అంజనప్ప తెలిపారు.ఈ సందర్భంగా ధర్మవరం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యం లో ధర్మవరం పట్టణంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం పై ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గం టిడిపి బూత్ లెవెల్ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జ్ లు, టిడిపి కన్వీనర్లు ,అనుబంధ సంఘాల నాయకులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.తొలుత నాయకుల సమక్షంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు వడ్డే అంజనప్ప ధర్మవరం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ తో కలిసి స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నాడు ఎంతో దృఢ సంకల్పంతో స్వర్గీయ ఎన్టీ రామారావు టిడిపిని ఆవిర్భవించడం జరిగిందని తెలిపారు.ఆయన ఆశయానికి అనుగుణంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇటు పార్టీ బలోపేతానికి అటు ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు.టిడిపి సభ్యత్వంతో ఎన్నో ఉపయోగలు ఉన్నాయని పార్టీలో గుర్తింపు తోపాటు పార్టీపరంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందన్నారు.ఈనెల 26 నుండి చేపట్టబోయే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పెచ్చులూడి పడుతున్న సబ్ స్టేషన్ కార్యాలయం గదులు

తలుపుల, మేజర్ న్యూస్ : గత కొద్ది రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు తలుపుల విద్యుత్ సబ్ స్టేషన్ గదులు పూర్తిగా తడిసి ముద్దవుతున్నాయి. పైభాగం నుంచి పెచ్చులు రాలడం ఆ పెచ్చులు అనుకో కుండా సిబ్బంది విధుల్లో భాగంగా రాత్రి సమయంలో సిబ్బంది మీద పడితే పరిస్థితి ఏంటి అంటూ పలు విమర్శలకు దారి తీస్తోంది. ఎన్నో సంవత్సరాలుగా విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణ నందు సిబ్బంది ఉండటానికి వసతి గదిలో నిర్మించారు. ఆ గదులు ఎప్పుడు నుంచో ఉండి నేటికి శిథిలా వ్యవస్థకు చేరుకున్నాయి. ౦. సబ్ స్టేషన్ వద్దకు వచ్చిన ప్రజలు రైతులు చూసి ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఇప్పటి కైనా సంబంధించిన అధికారులు స్పందించి గదిలో నిర్మించాలని పలువురు కోరుతున్నారు.



# గత ప్రభుత్వ నిర్లక్ష్యమే.. నేటి ఈ వరదలకు కారణం...

- సాగునీటి వనరుల గురించి ఏ రోజు వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదు.. - అందుకే పొలాలు.. చెరువులుగా మారుతున్నాయి

- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్రస్థాయిలో ఆగ్రహం - బండమీద పల్లి చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే సునీత..

**రామగిరి మేజర్ న్యూస్:** గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే ప్రస్తుతం ఉమ్మడి అనంత పురం జిల్లాలో వేలాది ఎకరాలు పంటలు నీట మునగడానికి కారణమైందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు రాప్తాడు మండలం బండమీదపల్లి చెరువు తెగిపోయింది. ఈ నేపథ్యంలో బుధవారం పరిటాల సునీత అధికారులతో కలిసి చెరువుని పరిశీలించారు. చెరువు కింద ముంపునకు గురైన వరి, చీనీ పంటలు, కోతకు గురైన పంటపొలాలను పరిశీలించారు. బాధిత రైతులతో కలిసి వారి కష్టాలను విన్నారు. చెరువు ఎందుకు తెగిపోయిందన్నది అడిగి తెలుసుకున్నారు. చెరువుకు మరమ్మతులు చేయాల్సి ఉన్నా.. ఏ రోజు గత ప్రభుత్వం పట్టించుకోలేదని గ్రామస్తులు తెలిపారు. ప్రస్తుతం చెరువుకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని సునీత ఆదేశించారు. అలాగే పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ అనుకోకుండా భారీ వర్షాల వల్ల వరదలు వచ్చిన మాట వాస్తవమే అయినప్పటికీ.. నీటి ప్రవాహాలు ఎక్కడికక్కడ ముందుకు కదలక పొలాల్లోకి పెద్ద ఎత్తున నీరు వచ్చిందన్నారు. ఏ రోజు కూడా చెరువుల మరమ్మతులు కానీ, కాలువల స్థితిగతులను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అందుకే నీటి ప్రవాహాలకు అడ్డంకులు



ఏర్పడి చెరువులు, కాలువలు తెగిపోయాయని సునీత అన్నారు. కనగానపల్లి, బండమీదపల్లి చెరువులకు ఇలాంటి పరిస్థితి వచ్చిందన్నారు. దీని వలన వేలాది ఎకరాల్లో కోట్ల రూపాయల విలువ చేసిన పంటను రైతులు కోల్పోయారన్నారు. చేతికొచ్చిన పంటను కోల్పోయి రైతులు కన్నీరు పెట్టుకుంటుంటే ఎంతో బాధగా ఉందని అన్నారు. అందుకే ప్రస్తుతమున్న పరిస్థితిని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్నాయుడు దృష్టికి తీసుకెళ్లామని.. ఆయన్ని ఒకసారి జిల్లాకు వచ్చి పంటలను పరిశీలించాలని కోరినట్లు వివరించారు. మంత్రి అచ్చన్నాయుడు కూడా దీనిపట్ల సానుకూలంగా స్పందించారని తెలిపారు. అలాగే చెరువులు, కాలువలు తెగిపోయిన అంశాన్ని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన వెంటనే స్పందించి నివేదిక తెప్పించుకున్నారన్నారు. వాటి మరమ్మతులకు నిధులు కూడా విడుదల చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. మొత్తం పంట నష్టం పై నివేదికను అధికారులు సిద్ధం చేశారని ఈ వివరాలన్నింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు తీసుకెళ్తామని సునీత అన్నారు. కచ్చితంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారమందే విధంగా చొరవ తీసుకుంటా మన్నారు. చెరువులకు, కాలువలకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాశ్వతంగా నిలిచిపోయే విధంగా పనులు చేస్తామని సునీత తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

# తాగునీటి మోటార్ల పునరుద్ధరణ రెండు రోజుల్లో పూర్తి కావాలి

- అభివృద్ధి పనులు చేపట్టుటపై అధికారులు దృష్టి సారించాలి : ఎమ్మెల్యే సింధూర

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో నీటి సమస్య ఎక్కడ తలెత్త రాదని, మరమ్మతుకు గురైన తాగునీటి మోటార్లను రెండు రోజులలో పునరుద్ధరించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం పుట్టపర్తి మున్సిపల్ సర్వసభ్య సమావేశం చైర్మన్ తుంగ ఓబుళపతి అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 63 బోర్లు ఉన్నాయని, వాటిలో ఎన్ని పనిచేస్తున్నాయి-ఎన్ని మరమ్మతుకు గురయ్యాయి అని అధికారులను ప్రశ్నించారు. మరమ్మతుకు గురైన మోటార్లను రెండు రోజుల లోపు పునరుద్ధరించాలని, మోటార్లను అదనంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీకి పలు గ్రాంట్స్ ద్వారా వచ్చిన నిధుల వివరాలను తనకు నివేదిక రూపంలో ఇవ్వాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. బుక్కపట్నం సబ్ రిజిస్టర్ ఆఫీస్ నుంచి స్టాంప్ డ్యూటీ కింద 4.5 కోట్లు రావాల్సి ఉందని, వాటిని వెంటనే తెప్పించాలన్నారు.



మున్సిపాలిటీలో పని చేస్తున్న అధికారులు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని, సత్య సాయి బాబా జయంతికి తాగునీరు, బయో టాయిలెట్స్, శానిటేషన్ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలన్నారు. సత్య సాయి బాబా జయంతి నిర్వహణకు సంబంధించి సమావేశం నిర్వహించడానికి కలెక్టర్ కు లేఖ రాయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవనాలకు నోటీసులు ఇవ్వాలని, అక్రమ భవన నిర్మాణాలపై చర్యలు చేపట్టాలన్నారు. గత తెలుగు దేశం ప్రభుత్వ పాలనలో మున్సిపాలిటీలో పనిచేసిన 11 మందిని తొలగించారని వారిని వెంటనే విధుల లోకి తీసుకోవాలని కమిషనర్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో పలుచోట్ల నిర్మించిన మరుగుదొడ్లు నిర్వహణకు నోచుకోగా మూతపడ్డాయని వాటిని వెంటనే తెరిపించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా వైకాపాకు చెందిన కౌన్సిలర్ సూర్య నారాయణ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో రహదారుల నిర్మాణం, తాగునీటి సమస్య పరిష్కారం పై పలుమార్లు కౌన్సిల్ సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చిన వాటిని పరిష్కరించలేకపోతున్నారన్నారు. నిధులు ఉన్నప్పటికీ అధికారులు అభివృద్ధి పనులు చేయడం లేదని, ఉన్న నిధులతో అభివృద్ధి పనులు చేయించాలని ఆయన ఎమ్మెల్యే ను కోరారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద తో పాటు చైర్మన్ తో సహా పదిమంది కౌన్సిలర్లు సమావేశంలో పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పల్లె పండుగ కార్యక్రమాలు

- ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్: గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమలు నిర్వహిస్తుందని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా ఆయన పెద్దవడుగూరు మండల పరిధిలోని కొండూరు, వీరన్నపల్లి, కొట్టాలపల్లి గ్రామాలలో బుధవారం నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజా సమస్యలపై కూడా నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరించకుండా పరిష్కరించే విధంగా నడుచుకోవాలి అన్నారు. అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని ఆదేశించారు. అనంతరం డ్రైనేజీ సమస్యపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దవడుగూరు మండల అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి..

- సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్‌కు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ విజ్ఞప్తి

**అనంతపురం మేజర్ న్యూస్:** రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ కోరారు. రైల్వే సమస్యలపై సికింద్రాబాద్, సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ని మర్యాదపూర్వకంగా కలిసి రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బెంగళూరు ప్యాసింజర్



ని అనంతపురం వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు వచ్చిన కాపీని కూడా అందజేయడం జరిగిందని, అతి త్వరలో ప్రారంభిస్తామని రైల్వే జనరల్ మేనేజర్ తెలియజేశారు. రాజధాని ఎక్స్ప్రెస్ ను అనంతపురం స్టేషన్ లో నిలుపుదలకు చేయుటకు ఎప్పుడు చేస్తున్నారని రైల్వే జీఎంని అడిగి తెలుసుకున్నారు. ఇందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని రైల్వే జనరల్ మేనేజర్ ని ఎంపీ కోరారు. అనంతపురం రైల్వేస్టేషన్లోని లిఫ్ట్ పనులను పూర్తి చేయాలని ఎంపీ తెలియజేశారు. కిసాన్ రైల్ ను ప్రారంభించాలని కూడా ఎంపీ రైల్వే జనరల్ మేనేజర్ ని కోరారు. గతంలో ఇచ్చినటువంటి అనేక రైల్వే సమస్యలను సౌత్ సెంట్రల్ రైల్వే, జనరల్ మేనేజర్ దృష్టికి అనంతపురం ఎంపీ తీసుకెళ్లి, తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

సివిల్స్ శిక్షణకు ఎంపికైన

# విద్యార్థినులకు మంత్రి సత్య కుమార్ రూ.5 లక్షల విరాళం



**ధర్మవరం మేజర్ న్యూస్:** లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ధర్మవరం ప్రాంతం నుండి ఎంపికైన 28 మంది విద్యార్థినుల వసతి కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు రూ. 5 లక్షల విరాళాన్ని లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీకి అందజేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం సివిల్ సర్వీసెస్ కు ఎంపిక కావాలనే ఉద్దేశంతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సంస్కృతి స్వచ్ఛంద సంస్థ తరఫున ఢిల్లీకి చెందిన లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ ద్వారా గత ఆదివారం ధర్మవరంలో సివిల్ సర్వీసెస్ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా అకాడమీ నిర్వహించిన అర్హత పరీక్షలో ధర్మవరం ప్రాంతం నుండి 28 మంది విద్యార్థినిలు ఉచిత శిక్షణకు ఎంపికయ్యారు. వీరికి రెండు సంవత్సరాల పాటు హైదరాబాదులో ఉచిత వసతి తో కూడిన శిక్షణ అందించడం జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ తన నియోజకవర్గం నుండి ఉచిత శిక్షణకు ఎంపికైన విద్యార్థులు కోసం సంస్కృతి స్వచ్ఛంద సంస్థ తరఫున రూ. 5 లక్షలు అందజేసి విద్యార్థినులను ప్రోత్సహించారు. శిక్షణకు ఎంపికైన వారందరూ తీవ్రంగా శ్రమించి సివిల్ సర్వీసెస్ కు ఎంపికవ్వాలని, ఐఏఎస్ ఉద్యోగాలు సాధించి ధర్మవరం పేరును జాతీయస్థాయిలో చాటి చెప్పాలని ఆయన ఆకాంక్షించారు. ధర్మవరం ప్రాంత విద్యార్థుల భవిష్యత్తు కోసం తాను కట్టుబడి ఉన్నానని, రాబోవు కాలంలో విద్యార్థులందరికీ ఉద్యోగ అవకాశాలు లభించేలా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

## రూట శ్రీ సత్య సాయి జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సమీవుల్లా, నిసారుల్లా





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ శ్రీ సత్య సాయి జిల్లా శాఖ గౌరవ అధ్యక్షులుగా పెనుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పి ఫజ్లే కరీం, అధ్యక్షులుగా కోత్తచేరువు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముహమ్మద్ సమీవుల్లా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పరిగి జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఏ. నిసారుల్లాహ్, జిల్లా కోశాధికారిగా కడిగనిహల్లి మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ ఖాజ వలి ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక సంఘ కార్యాలయం లో ఎన్నికలు జరిగాయి. జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా నూర్ షరీఫ్ ,మసీఉల్లా, అష్ఫాఖ్, వైస్ ప్రెసిడెంట్ లు గా అనీస్ అహ్మద్, మొహియ్యుద్దీన్, జబీవుల్లా ఆదనపు ప్రధాన కార్యదర్శులుగా సైఫుద్దీన్, ముహమ్మద్ యాకూబ్, ఇర్ఫాన్ అహ్మద్, కార్యదర్శులుగా అబ్దుల్ రజాఖ్, వసీం అహ్మద్, ముహమ్మద్ ఈదుల్లా లను ఎన్నుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారిగా రూట రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే. ఫైరోజ్ అహ్మద్, ఎన్నికల పరిశీలకులుగా రూట రాష్ట్ర కన్వీనర్ ఆరిఫ్ అమీనిలు వ్యవహరించారు.

## క్రీడా మైదానంలో టపాసుల విక్రయాలకు అనుమతులు వద్దు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో దీపావళి పండుగ సందర్భంగా వ్యాపారులకు టపాసుల విక్రయానికి ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భీమేష్, ప్రోగ్రెసివ్ స్టూడెంట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ ఉరవకొండ తహశీల్దార్ ఎస్ మహబూబ్బాషా దృష్టికి తీసుకెళ్లారు. క్రీడా మైదానంలో టపాసుల విక్రయానికి అనుమతులను వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకులు ఆందోళన చేపట్టారు. సంబంధిత వినతి పత్రాన్ని ఉప తహసిల్దార్ భోగన్న గౌడ్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాసంస్థల ఆవరణంలో టపాసుల విక్రయాలు జరపకూడదనే ఖచ్చితమైన నిబంధనలు ఉన్నట్లు గుర్తు చేశారు. టపాసుల విక్రయాలతో క్రీడా మైదానం తీవ్రమైన అపరిశుభ్రత చోటు చేసుకుంటుందని, అంతేకాకుండా మైదానంలో గుంతలు ఏర్పడి విద్యార్థులు ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని తెలిపారు. తాత్కాలిక అనుమతులు పొందిన వ్యాపారులు వారికి కేటాయించిన లైసెన్సుల ప్రదేశంలోనే అమ్మకాలు జరపాలని, క్రీడా మైదానంలో విక్రయాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో వ్యతిరేకిస్తున్నట్లు సూచించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ కు క్రీడా మైదానాన్ని టపాసుల విక్రయానికి ఇచ్చే అధికారం ఎవరిచ్చారు అని ప్రశ్నించారు. ద్యార్థి సంఘాల నాయకులతో కలిసి వాటిని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు చరణ్, సాయి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

పన్నుల సేకరణపై

# అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలి

- మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని పన్నుల సేకరణ పై అధికారులు, సిబ్బంది సమన్వయంగా పనిచేసినప్పుడే పురపాలక సంఘం అభివృద్ధి బాటలో ఉంటుంది అని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో పన్ను సేకరణ పురోగతిపై సమీక్ష సమావేశాన్ని వారు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత సమావేశ నివేదిక ఆధారంగా ఆస్తి అంచనాల పెరుగుదల, పన్ను సేకరణలో మెరుగుదల, డిమాండ్ పెరుగుదలపై ఈ సమావేశమును నిర్వహించడం జరిగిందని తెలిపారు. కొత్త పన్నులు విధించడంలో మెరుగుపరచాలని, తక్కువ అంచనా వేసిన ఆస్తుల పన్నులను సరిచేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. షాపు గదుల అద్దె సేకరణ పై రెవెన్యూ ఆఫీసర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తో కూడా సమీక్షను నిర్వహించడం జరిగిందని తెలిపారు. నీటి చార్జీల సేకరణకు మెరుగుపరచడానికి కార్యదర్శులతో కలిసి పనిచేయాలని పరిపాలన కార్యదర్శులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సుదీర్ఘకాలం పెండింగ్ లో ఉన్న పన్ను బకాయి దారులకు త్వరితగతింగా నోటీసులు పంపి వారి బాకీని చెల్లించాలని ఆదేశాలను జారీ చేయడం జరిగిందని తెలిపారు. పన్ను వసూలు కార్యక్రమంలో సిబ్బంది గాని, అధికారులు గానీ నిర్లక్ష్యం వహిస్తే, కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ ఆఫీసర్లు, అమినీటి కార్యదర్సులు, పరిపాలన కార్యదర్శులు, సంబంధిత సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

నారాయణపురంలో

# పొలం పిలుస్తోంది

**కూడేరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పి నారాయణపురం, ఎంఎం హల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ ఆద్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను గ్రామ రైతులకు తెలియచేశారు. వివిధ పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు. మట్టి పరీక్షల ప్రాతిపదికగా సమగ్ర ఎరువుల యాజమాన్యం ప్రత్యామ్నాయ పంటలు సమగ్ర వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ముత్యాల రెడ్డి, ఓబులపతి, సంతోష్ రెడ్డి, ఎర్రి స్వామి రెడ్డి, శ్రీ ఫిరోజ్ ఖాన్, ఉద్యాన అధికారి నెట్టికంటయ్య, ప్రమోద్ సాయి, సర్దార్ బాషా గ్రామ అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కార్యాలయానికి తాళం




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలో గత ఏడాది ( 2023 -2024 ) ఉపాధి హామీ పనులను సామాజిక తనిఖీ బృందం పరిశీలించి భారీ ఎత్తున అక్రమాలకు పాల్పడినట్లు ప్రజావేదిక దృష్టికి తీసుకురాగా డ్వామా పీడీ సలీం భాష, విజిలెన్స్ అధికారి రమణారెడ్డి పనుల్లో తప్పేమీ జరగలేదు, నిధుల దోపిడి జరగనే లేదు అన్నట్టుగా అరకొర రికవరీకి ఆదేశించి చేతులు దులుపుకోవడంలో ఆంతర్యం ఏమిటని సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెన్నరాయుడు, కాంగ్రెస్ నాయకులు అబ్బాస్, ఇంద్రావతి ఓబులేసు ఆక్రోషం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనుల్లో జరిగిన అక్రమాలను నిరసిస్తూ వామపక్ష పార్టీలతోపాటు కాంగ్రెస్ బుధవారం స్థానిక మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యాలయానికి తాళం వేసి అక్రమాలకు పాల్పడిన ఉపాధి అధికారులు సిబ్బందిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధి పనుల్లో భారీ అక్రమాలకు తెర తీసి దోచేసిన ప్రభుత్వ ధనాన్ని తక్షణమే సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని నినదించారు. 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు జరిగిన ఉపాధి పనులను 18వ విడత సామాజిక తనిఖీ బృందం 13 రోజులపాటు క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు గుర్తు చేశారు. మండలంలో రూ 9.15 కోట్ల విలువైన పనులను శోధించిన సామాజిక తనిఖీ బృందం మొత్తం రూ.78,66,935ల నిధులు పక్క దారి పట్టినట్లు ప్రజా వేదికకు తెలిపి తమ సమర్థతను చాటుకున్నట్లు తెలిపారు. అయితే అధికారులు కేవలం రూ 9.29 లక్షల కు మాత్రమే రికవరీ కి ఆదేశించడం అనేక అనుమానాలకు తావిస్తోంది అని మండిపడ్డారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ముఖ్య నాయకులతో అంట కాగిన ఉపాధి అధికారులను, సిబ్బందిని ప్రజా వేదిక సాక్షిగా అధికారులు కాపాడే ప్రయత్నంలో భాగమేనని విమర్శించారు. ఒక్క రాయంపల్లి గ్రామంలోనే పనులకు వెళ్ళని కూలీల పేరుమీద రూ.6లక్షల నిధులు కాజేసినట్లు గ్రామస్తులే ప్రజావేదిక దృష్టికి తీసుకొచ్చారని గుర్తు చేశారు. కనీసం ప్రజావేదికకు మెజార్టీ క్షేత్రస్థాయి సిబ్బంది హాజరు కాలేదని, ప్రజా వేదికకు హాజరైన డ్వామా పీడీ సలీం భాష, విజిలెన్స్ అధికారి రమణారెడ్డి మాత్రం వారి అవినీతి అక్రమాలను ప్రోత్సహించి, ఉపాధి అధికారులను కాపాడే ప్రయత్నం గా స్పష్టమవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉరవకొండ మండలంలో జరిగిన ఉపాధి హామీ అవినీతి అక్రమాలపై తక్షణమే విజిలెన్స్ అధికారుల చేత సమగ్ర విచారణ జరిపించి, అక్రమార్కుల నుంచి అవినీతి సొమ్ము మొత్తాన్ని రాబట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే వామపక్షాలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్షాలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బాలికలను రక్షిద్దాం - బాలికలను చదవనిద్దాం

## - బాల్యవివాహాలను అరికడదాం - ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి

**మడకశిర, మేజర్ న్యూస్ :** మండలంలో బాలయ్య వివాహాలను పూర్తిగా అరికట్టి బాల్యవివాహాలు లేని మండలం గా మడకశిరను నిలుపుదామని సూపర్వైజర్ లీలావతి తెలిపారు. మండల పరిధిలోని నీలకంటాపురం గ్రామంలో స్థానిక జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్.డి.టి, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "బాలికలను రక్షిద్దాం -బాలికలను చదవనిద్దాం" అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఐసిడిఎస్ సూపర్వైజర్స్ లీలావతి,సన్నమ్మ మరియు ఎంపిహెచ్ ఈ ఓ కృష్ణుడు హాజరైనా రు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి మాట్లాడుతూ, బాల్య వివాహాలు లేని మండలముగా మడకశిర మండలాన్ని తయారు చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె తెలిపారు ,అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని మీకు ఎలాంటి సమస్య ఎదురైనా తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి తెలపవచ్చునని ఆమె తెలిపారు. అదేవిధంగా తల్లిదండ్రులు చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానసిక, శారీరక ఒత్తిడికి గురవుతారని తద్వారా ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోయి అవకాశం ఉందన్నారు. ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాత వివాహ ప్రయత్నాలు చేయాలని, అలా కాకుండా బాల్య వివాహం చేయాలని చూస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహ%శీ% చేసుకున్న, నిర్వహించిన,సహకరించిన మరియు హాజరైన ప్రతి ఒక్కరూ శిక్షార్హులు ఇందుకు గాను రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా లేదా



రెండు విధింపబడతాయని ఆమె తెలిపారు. అదేవిధంగా లైంగిక నేరాలనుండి బాలలకు రక్షణ చట్టం,2012 కుడా వర్తిస్తుందని తెలియజేస్తూ ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098 మరియు 112 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేసినారు. అనంతరం ఆర్ డి టి మహిళా విభాగం టీం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ, ఆర్ డి టి సంస్థ ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ హక్కులకు భంగం వాటిల్ల కుండా ముందస్తు చర్యగా కార్యక్రమాలు చేస్తున్నామని , ప్రభుత్వము మరియు స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పని చేసినపుడే బాల్య వివాహ వ్యవస్థ ను పూర్తిగా నిర్మూలించవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి మహిళ విభాగం టీం లీడర్ ఆదినారాయణ, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సన్నమ్మ, ఉపాధ్యాయులు సుకన్య, శ్రీలీల, అంగన్వాడి కార్యకర్తలు రజని,కళావతి, మానసవీణ, సిద్దమ్మ, హనుమక్క, నిర్మల, లావణ్య , చిన్నారులు పాల్గొన్నారు.

# రీ-సర్వే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

## - జె. సి.అభిషేక్ కుమార్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో జరుగుతున్న రీ -సర్వే గ్రామసభల్లో రైతులకు ఉన్నఅభ్యంతరాలను స్వీకరించి సమస్యలను పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ ద్వారా ఆర్డీవోలు, మండల తాసిల్దారులు, సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రీ-సర్వే ప్రక్రియపై సమీక్షించారు. గ్రామసభల్లో సర్వే రికార్డులపై భూ యజమానుల నుండి ఆయా భూములకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని స్వీకరించాలన్నారు. ప్రస్తుతం రైతుల వద్దనున్న రికార్డుల ప్రకారం కాకుండా ప్రస్తుతం ఉన్న విస్తీర్ణం, సర్వే అనంతరం నమోదు చేసిన విస్తీర్ణాలను సరిచూసుకునే విధంగా రైతుల అనుమానాలను రెవెన్యూ, సర్వే అధికారులు నివృత్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. గ్రామ సర్వేయర్ ద్వారా సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. కనగానపల్లి, సి.కె. పల్లి ముదిగుబ్బ తదితర మండలాల్లో సర్వేయర్ల తీరు మెరుగుపరచుకోవాలని విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి రీ సర్వే కార్యక్రమంలో సమన్వయ సహకారాలు అందించాలని, ఎలాంటి తప్పిదాలకు తావివ్వకూడదని జాయింట్ కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న రీసర్వే గ్రామసభలపై సంబంధిత ఆర్డీవోలు పర్యవేక్షించాలన్నారు. గ్రామసభలు ముగిసిన వెంటనే ఫిర్యాదులను



రోజువారీగా సర్వే శాఖ అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తరచూ భూ సమస్యల ఫిర్యాదులు వస్తున్నందున వీలైనంతగా రీ సర్వే ద్వారా సమస్యలు పరిష్కరిష్కరించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో 161 గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇప్పటివరకు 70 గ్రామసభలు జరిగాయని, గత వారం రోజులుగా జరిగిన గ్రామసభల్లో రెవిన్యూ శాఖకు 201, సర్వే శాఖకు 1043 దాకా ఫిర్యాదులు వచ్చినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు.

# త్వరితగతిన మరమ్మతు పనులు ప్రారంభించండి

## - నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఇటీవల వర్షాలకు ఏవైనా దెబ్బతిని ఉంటే త్వరితగతిన పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం ఆదేశించారు. నగరంలోని 35వ డివిజన్ పరిధిలో ఉన్న శ్రీనగర్ కాలనీ పార్క్ లో ఇటీవల వర్షాలకు కూలిన కాంపౌండ్ వాల్ ను బుధవారం మేయర్ మహమ్మద్ వసీం ,డిప్యూటీ మేయర్ కోగటం విజయ భాస్కర్ రెడ్డి తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ నగరంలోని చాలా ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్నాయని గుంతలు పడటంతో వాటిని ప్యాచ్ వర్క్ లు చేయడానికి వేగంగా చర్యలు చేపట్టాలన్నారు. నగరంలోని అన్ని పార్క్ లను పరిశీలించి కాంపౌండ్ వాల్ ల నాణ్యతను పరిశీలించి శిథిలావస్థకు చేరిన వాటిని తొలగించి నూతన కాంపౌండ్ వాల్ నిర్మాణాలకు అంచనాలు తయారు చేయాలని అధికారులకు సూచించారు.అదే విధంగా అన్ని పార్క్ లలో మౌలిక సదుపాయాలు



కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కమల్ భూషణ్ ,వైసీపీ నాయకులు కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డి, ఏసీపీ శ్రీనివాసులు,ఈఈ రాధా కృష్ణ,డిఈ సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు



# అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు ఉక్కు పాదం

తాడిపత్రి మేజర్ న్యూస్:అక్రమ ఇసుక రవాణా పై తాడిపత్రిలోని పోలీసులు ఉక్కు పాదం మోపారు.ఇందులో భాగంగా పెన్నా నది నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా నిర్వహిస్తున్న 6 ట్రాక్టర్లు తాడిపత్రి- బుగ్గ రహదారి లో బుధవారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు. అక్రమ ఇసుక రవాణాలను నిర్వహిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

# సీనియార్టీ లిస్టు విడుదల

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వైద్య ఆరోగ్య శాఖ ఉమ్మడి అనంతపురం జిల్లాలో పనిచేయుచున్న ఏఎన్ఎం గ్రేడ్ 3 లకు ప్రమోషన్స్ కల్పించడంలో భాగముగా వారి యొక్క సీనియార్టీ లిస్టును అనంతపురం జిల్లా అధికారిక వెబ్సైట్ నందు మరియు సంబంధిత అధికారులకు మెయిల్స్ ద్వారా పంపడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి తెలిపారు. ఈ లిస్టు పైన ఏవైనా విన్నపములు మరియు అభ్యంతరములు ఉన్న యెడల సదరు ఏఎన్ఎం గ్రేడ్ 3 లు 24-10-2024 నుండి 26-10-2024 తేదీలోగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు సమర్పించవలసినదిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి

మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని కళ్ళు మరి గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మంజువాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆరోగ్య కేంద్రం లోని ఫార్మసీ గది, ల్యాబ్ రూమ్, డెలివర్ రూమ్ ను, ఓ పి రిజిస్టర్ ను ఆమె పరిశీలించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల రిజిష్టర్ లను మరియు ఆరోగ్య కేంద్రం ఓపి సేవలపైనా సిబ్బందికి ఆమె తగు సూచనలు మరియు సలహాలు అందించారు. సిబ్బంది



సమయపాలన పాటించాలన్నారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్నటువంటి అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు మాధుర్య , డాక్టర్ వినోద్ కుమార్ కు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మాధుర్య, డాక్టర్ వినోద్ కుమార్ , సిహెచ్ఓ హుస్సేన్ బి ,ఫార్మసీ ఆఫీసర్ విజయశ్రీ , ఆ ల్యాబ్ టెక్నీషియన్ వనజ , హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్ , స్టాఫ్ నర్స్ విజయమ్మ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# పేకాట స్థావరంపై దాడి

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : అనతపురము జిల్లా జిల్లా జగదీశ్ ఆదేశాల మేరకు మరియు, రాయదుర్గము రూరల్ సీఐ కే. వెంకటరమణ పర్యవేక్షణ లో ఈ రోజు రాబడిన సమాచారము మేరకు హీరేహల్ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి మరియు వారి సిబ్బంది హీరేహల్ మండలము సిద్దాపురం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 5 మంది వ్యక్తులను అరెస్టు వారి వద్ద నుండి 25,600/- రూపాయలు నగదు మరియు 52 పేక ముక్కలు స్వాధీనం పరచుకోవడమైనది.. మొత్తం 6 మంది పైన కేసు నమోదు చేయడమైంది ని తెలిపారు.. హీరేహల్ మండలము లో ఎవరైన పేకాట ఆడితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడును. అలాగే హీరేహల్ మండలములో ఎవరైనా పేకాట రాయులు తోకజాటిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోమంటేనే ఎస్ఐ హెచ్చరించారు.



# నల్లమాడలో పందుల బెడద.. తలలు పట్టుకుంటున్న ప్రజలు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ మండల కేంద్రంలోని వివిధ కాలనీలలో పందుల దాడి అధికమవడంతో మండల కేంద్ర వాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పందులు ఇంటి పరిసరాల్లోనే నాటు కున్న టమాటా, పచ్చిమిర్చి, ఇతర కూరగాయల మొక్కలు, పైపులైన్లను ధ్వంసం చేస్తున్నట్లు మండల కేంద్రంలోని బాలాజీ పాఠశాల సమీపంలో ఉన్న పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజు వీటి బెడద అధికమవడంతో దోమల ప్రబలి అంటువ్యాధులకు కారణాలవుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా అధిక వర్షాలు కురుస్తుండడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం అధికంగా ఉందన్నారు. పందులను గ్రామం వెలుపలకు తరలించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇంటి పరిసరాల్లో వాటి నోటి ద్వారా ఇంటి పరిసరాలను పెకలించివేసిన ధ్వంసం చేస్తున్నాయని తెలిపారు. అనేకమార్లు పందల యజమానులకు తెలియజేసిన మావి కావు అంటూ ఒకరి పైన ఒకరు వేసుకోవడం జరుగుతుందని వీటి బారి నుండి కాపాడాలని మంగళ మడక గణేష్



తెలి పారు. రాత్రి సమయాల్లో ఇవి తిరుగుతుండడంతో వాటి శబ్దాలతో నిద్ర సైతం ఇబ్బందికరంగా మారిందన్నారు. పంచాయతీ అధికారులు స్పందించి పందల యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి..

### – జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

పుట్టపర్తి. మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భూసేకరణ కు సంబంధించి అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ ద్వారా ఎన్.హెచ్ 342 , ఎన్ హెచ్ 716 జి ,జాతీయ రహదారులు , గ్రీన్ ఫీల్డ్ బెంగళూరు కడప విజయవాడ కు సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి సేకరించిన భూమి లబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లింపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా మండలాల్లో జరిగిన పురోగతి, పెండింగ్ పనుల పై ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్న అనంతరం జిల్లా లోని ఎన్ హెచ్ 342,( ముదిగుబ్బ- కోడూరు) 716జి- బి. కొత్తపల్లి - గోరంట్ల - హిందూపూర్ ) , 544 జీ (బెంగళూరు కడప విజయవాడ) కు సంబంధించిన అవార్డు పాస్ చేసిన భూములకు ఎన్ హెచ్ యాక్ట్ ప్రకారం భూ సేకరణ అంశాలలో ఎలాంటి జాప్యం వహించరాదన్నారు. పుట్టపర్తి ,కప్పల బండ, పెడబల్లి ,గోరంట్ల,గౌనివారిపల్లి, ముత్యాల చెరువు ,కదిరి గ్రామాలలో సమస్యలు ఉన్నందున ఆయా ఆర్డీవోలు, తాసిల్దార్ లు ప్రత్యేక చొరవ తీసుకొని సంబంధిత భూ లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకొని వీలైనంత త్వరగా లబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లింపులు జరపాలన్నారు. ఇందులో ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తెస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నష్టపరిహారం చెల్లింపు అంశంలో ఎప్పటికప్పుడు తగు పర్యవేక్షణ చేయాలని ఆర్డీవోలకు సూచించారు. సమావేశంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, కదిరి శర్మ పెనుగొండ ఆర్డిఓ ఆనంద్ ధర్మవరం ఆర్డీవో మహేష్ నేషనల్ హై భూసేకరణ విభాగం ఎస్. ఎ.మహబూబ్ బాషా పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణాలు చేపట్టాలి : సిపిఐ నాయకులు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ పంచాయతీలో నిరుపేదలకు గూడు కల్పించాలన్న సదుద్దేశంతో ప్రభుత్వం అప్పట్లో సర్వే నెంబర్ 52 లో దాదాపు 32 ఏకారాలలో ఇంటి నిర్మాణాల కోసం స్థల సేకరణ చేసి రైతులుకు ప్రభుత్వం నుంచి భూ పరిహారం కోసం డబ్బులు మం జూరు చేయడం జరిగింది. 1200 మంది లబ్ధిదారుల కు ఇంటి పట్టాలు మంజూరు చేశారు. కానీ ఎవరికి ఎక్కడ ప్లాటు కేటాంచారనేది ఇప్పటికి లబ్ధిదారులకు తెలియదు. వైస్సార్ ప్రభుత్వం లో జగనన్న కాలనీలు ఏర్పాటు చేస్తామని ఐదు సంవత్సరాలలో ఒక్క ఇంటి నిర్మాణం చేపట్టలేదు. కొంతమంది కి ఇంటి పట్టాలు కూడా ఇవ్వకుండా అధికారుల వద్ద ఉంచుకొని నిర్మాణాలు చేపట్టలేదని వెంటనే ఇంటి నిర్మాణం చేపట్టాలని బుధవారం సిపిఐ నల్లమాడ మండల శాఖ ఆధ్వర్యంలో సందర్శించి , జగనన్న లేవుట్ లో సిపిఐ నాయకులు, లబ్ధిదారులు కలిసి నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ నల్లమాడ పంచాయతీ లో జగనన్న కాలనీ ఏర్పాటు చేస ఐదు సంవత్సరాలలో ఒక్క ఇంటిని కూడా నిర్మించలేదు. స్థల సేకరణ కోసం ప్రభుత్వం నుంచి కోట్లు రూపాయలు ఖర్చు చేసినా ఇంటి



నిర్మాణాలు మాత్రం చేపట్టలేదని దీంతో చాలామంది లబ్ధిదారులు సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం వెంటనే లేవుట్ వేసి లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం చేపట్టాలని లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి గుడిసెలు ఏర్పాటు చేస్తామని వెంటనే ప్రభుత్వం స్పందించి నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వెంకటరమణ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చంద్ర, సిపిఐ మండల సహాయ కార్యదర్శి, రమణ సిపిఐ నాయకులు గంగాద్రి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన పలువురు నాయకులు

## పసుపు కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల.

మడకశిర, మేజర్ న్యూస్ : : స్థానిక మండల పరిధిలోని గౌడనహల్లి



పంచాయితీ తురకవాండ్లపల్లి గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు పార్టీని వీడి టిడిపి లో చేరారు. బుధవారం ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సి గుండుమ ల ఆధ్వర్యంలో వారు చేరగా ,వారికి ఎమ్మెల్యే రాజు, గుండు మల పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలోకి చేరిన నాయకులు మాట్లాడు తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి రాష్ట్రానికి చేస్తున్న అభివృద్ధినీ చూసి అదేవిధంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారనీ వారు తెలిపారు.,కూటమి ప్రభుత్వం అభివృద్ధి పాలన మెచ్చి పార్టీ లోకి చేరామని వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల, నాయకులు బుడ్డప్ప , జయరామప్ప ,ఫక్రుద్దీన్, సోమశేఖర్ ,రామాంజ నేయులు, ఆంజనేయులు ,చిత్ర శేఖర్, హనుమంత రాయప్ప ,తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.



# పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా బొమ్మనహల్ మండల పరిధిలోనే బుధవారం రాబడిన సమాచారం మేరకు రాయదుర్గం గ్రామీణ సీఐ కే వెంకటరమణ పర్యవేక్షణలో ఎస్సై నబీ రసూల్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. సీఐ వెంకటరమణ వివరాలు మేరకు బొమ్మనాహాల్ మండలంలోని సిద్ధరాంపురం గ్రామ శివారులో కంపచెట్ల కింద పేకాట ఆడుతూ పది పది మంది వ్యక్తుల వద్ద నుంచి రూ. 34,600 నగదు, స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎవరైనా పేకాట ఆడితే వారి పైన కఠినమైన చర్యలు తీసుకోబడతాయని సీఐ పేర్కొన్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై నబి రసూల్ పేర్కొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ట్రాక్టర్... ఒకరు మృతి

లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో గల మైదుగోళం గ్రామ సమీపంలో కర్ణాటక ప్రాంతం నుంచి ఆంధ్ర ప్రాంతానికి వస్తున్న దంపతులను ట్రాక్టర్ ఢీకొనడంతో హసీనాబీ (45) తీవ్ర గాయాల పాలై అక్కడి ఆక్కడే మృతి చెందింది. ఆమె భర్త రియాజ్ (50) ఎడమ కాలు కు తీవ్ర గాయమైనందున, స్థానికులు స్పందించి వెంటనే మెరుగైన చికిత్స కోసం హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# పట్టణ సమాఖ్య అధ్యక్షురాలుగా విజయలక్ష్మి



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : స్థానిక శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణ సమాఖ్య అధ్యక్షరాలుగా పట్టణానికి చెందిన విజయలక్ష్మీ ఏకంగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలుగుతల్లి మహిళా పట్టణ సమాఖ్య మెప్మా సిబ్బంది ఎన్నుకొన్నారు. తెలుగు తల్లి పట్టణ సమాఖ్య లీడర్ గా ఏకగ్రీవంపై సెక్రటరీగా సరస్వతిని ఎన్నుకోవడం జరిగినది. ఈ ఎన్నిక టియంసి గంగుల్లయ్య సమక్షంలో బుదవారం స్థానిక పుర పాలక సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికలో ఎంపిక జరిగింది. ఈ సమావేశానికి కౌన్సిలర్ రమేష్, వీరాపురం మాజీ సర్పంచ్ చెన్నమ్మ, మాజీ కౌన్సిలర్, పరిమళ, వెంకట లక్ష్మీ, హాజరయ్యారు. నూతన కమిటీ సభ్యులకు మెప్మా సభ్యులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మ సీసిలు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హీరో ప్రభాస్ జన్మదిన వేడుకలు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం లో పాన్ ఇండియా స్టార్ రెబల్ స్టార్ హీరో ప్రభాస్ జన్మదిన సందర్భంగా పట్టణంలో ఎస్వి థియేటర్ లో ప్రభాస్ మూవీ ప్రత్యేకమైన షో ప్రదర్శించి కేక్ కటింగ్ నిర్వహించి అభిమానులందరూ ప్రభాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కోలాహాలంగా అభిమానులందరూ కేరింతలతో ఆనందాన్ని పంచుకున్నారు. అలాగే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ నందు అభిమానులు రక్తదానం చేసి తమ సేవా భవాని చాటుకున్నారు. రక్తదానం చేసిన అభిమానులకు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ఫ్రూట్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్ ఫ్యాన్స్ టౌన్ వైడ్ ప్రెసిడెంట్ సడ్లపల్లి వెంకటేష్ రెడ్డి, మరియు నవీన్, లక్ష్మణ్, సాయి, మంజునాథ్, రాకేష్ రెడ్డి, తేజ, లేపాక్షి నవీన్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, డాక్టర్ చరణ్, వినోదిని, అంజి, చెన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ ఫీజు రియంబర్స్‌మెంట్

# వసతి దీవెన నిధులు విడుదల చేయాలి

**– జిల్లా సాంఘిక సంక్షేమ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ ధర్నా**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ,ఇంజనీరింగ్ ,పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ ,వసతి దీవెన డబ విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం పెన్నార్ భవన్ లోని సాంఘిక సంక్షేమ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతురాయుడు, కుళ్లాయిస్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ రూ. 2100 కోట్లు ,వసతి దీవెన రూ. 1400 కోట్లు పెండింగ్ లో ఉన్నాయి తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ప్రతి సంవత్సరం విద్యార్థులకు సంబంధించి నాలుగు క్వార్టర్ల రూపంలో డబ్బులు జమ అయ్యేవని, గత సంవత్సరం విద్యార్థులకు కేవలం ఒక క్వార్టర్ మాత్రమే విడుదల అయ్యి మిగతా మూడు క్వార్టర్లు విడుదల కాలేదని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 9.5 లక్షల మంది విద్యార్థులు డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ విద్యను అభ్యసిస్తున్నారు దానిలో ఒక క్వాటర్ ఫీజులు రూ. 708 కోట్లు విడుదల చేశారని, మూడు క్వాటర్లకు సంబంధించి దాదాపు రూ. 2100 కోట్లు విడుదల చేయలేదని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ వసతి దీవెన డబ్బులు విడుదల కాక విద్యార్థులకు కోర్సులు అయిపోయినప్పటికీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాల యాజమాన్యులు మీరు ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులకు తెలియజేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక సర్టిఫికెట్లు తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు కూడా రేపు నెల నుంచి డిగ్రీ ఇంజనీరింగ్ పరీక్షలు మొదలవుతున్నాయని, వాటికి గతంలో పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లిస్తేనే విద్యార్థులను పరీక్షలకు అనుమతి ఇస్తామని కళాశాల యజమానులు ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నిధులు విడుదల చేయకపోతే లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ ఏఎస్ డబ్ల్యూఓ దామోదర్ రెడ్డికి ఏసేపు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మంజునాథ్, ఉమామహేష్, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ ,నాయకులు హరిక్రిష్ణ, నాని ,మన్సూర్ ,మంజునాథ, ప్రేమ్ ,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్, చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు తగవు

**-మా నాయకులను విమర్శించే స్థాయి కాదు నీది కాదు. గోరంట్ల మాధవ జాగ్రత్త - జనసేన మండల అధ్యక్షుడు శివాజీ.**



**మడకశిర మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుపరిపాలన దిశగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన గోరంట్ల మాధవ్ వ్యాఖ్యలు తగవు అని మండల అధ్యక్షుడు శివాజీ మాధవ్ ను హెచ్చరించారు. స్థానిక పట్టణంలోని నివాసం వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల గురించి మాట్లాడే అర్హత గోరంట్ల మాధవ్ కు లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే నిన్ను రాష్ట్ర ప్రజలు తరిమికొడతారాన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై గాని నీచంగా మాట్లాడితే నీ ఇంటి ముట్టడి చేసి, హిందూపురం పార్లమెంట్ లో లేకుండా తరిమి కొడతామని తస్మాత్ జాగ్రత్త అని శివాజీ గోరంట్ల మాధవ్ పై తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివాజీ. సీనియర్ నాయకుడు విజయ్ కుమార్. మండల కమిటీ సభ్యులు, జనసైనికులు, నాయకులు పాల్గొన్నారు.

## సిరివరం పంచాయతీలో ఘనంగా టిడిపి కన్వీనర్ జన్మదిన వేడుకలు

లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సిరివరం పంచాయతీలో టిడిపి కన్వీనర్ జయప్ప జన్మదిన వేడుకలు నిర్వహించారు. అలాగే ప్రియ శిష్యుడై అయినటువంటి జీకే సతీష్ ఆధ్వర్యంలో సిరివరం ఎస్సీ కాలనీలో గోపి దేవరపల్లి తిరుమల దేవరపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టి ఘనంగా టిడిపి కన్వీనర్ జయప్రద జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, మానేంపల్లి ప్రకాశ్, మూర్తి, నాగరాజు, వేణు, లక్ష్మీనారాయణ, ఇతరులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## వ్యక్తి దారుణ హత్య



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం కుంట సమీపము దర్గా అమ్మ వారి శాల మధ్యలో ఉన్న వీధిలో లక్ష్మీనా రాయణ అలియాజ్ గుర్రం(48) అనే వ్యక్తిని కన్నకొడుకే హత్య చేసి పోలీస్ స్టేషన్లో లొంగిపోయిన ఘటన యాడికిలో బుధవారం చోటుచేసుకుం ది. మండల పరిధి ఈరన్న పల్లి గ్రామానికి చెందిన వర లక్ష్మీనారాయణ, వరలక్ష్మి భార్యాభర్తలు. వీరికి కార్తీక్ కుమారుడు ఉన్నాడు. లక్ష్మీనారాయణ భార్యతో విడిపోయి, యాడికి వెంగమ నాయుడు కాలనీలో వేరే మహిళతో ఉన్నట్లు, చాలాకాలం తర్వాత వీరి కుటుంబంలో ఆస్తి వివాదం కూడా ఉన్నట్లు సమాచారం. బుధవారం కుంటలో ఉన్న లక్ష్మీనారాయణ అలియాజ్ గుర్రం అనే వ్యక్తి దర్గా అమ్మవారి శాల సందులో శవమై ఉండడంతో వెంటనే చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం తెలపడంతో అప్పటికే శరీరం పై కత్తిపోట్లు, లావు గుండు రాయితో బాడీ పై వేసినట్లు ఉన్నదని పోలీసులు తెలిపారు. అయితే లక్ష్మీనారాయణ చేతిలో కత్తి కూడా ఉన్నదని సమాచారం తెలుసుకున్న సిఐ ఈరన్న పోలీస్ బృందంతో కుంటలో శవాన్ని పరిశీలించారు. కార్తీక్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి లొంగిపో యాడని పోలీసులు తెలిపారు. కుమారుడు కార్తీక్ తన తండ్రి లక్ష్మీనారాయణను హత్య చేయడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు దీనిపై విచారణ చేస్తున్నట్లు తెలిపారు.



## మైదుగోళంలో రీ సర్వేపై గ్రామసభ

లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మైదుగోళం గ్రామమునందు గత ప్రభుత్వంలో రి సర్వే చేసినటువంటి భూములలో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవడానికి మండల తహశీల్దార్ సౌజన్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ మధ్యన వున్న అశ్వత కట్టమీద గ్రామసభ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా రీ సర్వే చేసిన భూముల వివరాలను రైతులకు తెలియజేయడం జరిగింది. లేపాక్షి మండల వ్యాప్తంగా ఉన్న డ్రై లాండ్ రిజిస్టర్ గురించి రైతులకు వివరించడం జరిగినది. ఎక్కడైనా ఈ సర్వే సందర్భంగా భూముల వివరాలు తప్పుగా ఉన్నటువంటి రైతుల వివరాలను తెలుసుకొని దానిపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే సమస్యకు పరిష్కారం చూపుతామని తహశీల్దార్ సౌజన్య లక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామచంద్ర రెడ్డి గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుందాం

**సాధారణంగా ముగిసిన సర్వసభ్య సమావేశం**



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో ఎంపీపీ వెంకటరత్నమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎంపీపీ వెంకటరత్నమ్మ మాట్లాడుతూమండల వ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న ప్రజా సమస్యలను ప్రజాప్రతినిధులుగా మనమందరం చేయి చేయి కలిపి వెంటనే పరిష్కారానికి కృషి చేద్దామని తెలియజేశారు. శాఖల వారీగా అధికారులు తమ శాఖల పరిధిలోని పనులను తెలియజేశారు. అయితే కొన్ని శాఖలలో అధికార పార్టీ నాయకులకు అధికారులు పనులు చేస్తున్నారని సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలను చూడకుండా రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించి న్యాయం చేసే విధంగా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ప్రజా ప్రతినిధులు సూచించారు. సాధారణంగా సమావేశాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ అంజన్ రెడ్డి, ఎంఈఓ నాగరాజ్ నాయక్, విద్యుత్ శాఖ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి శ్రీలత, తదితర శాఖ అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

## ఆర్‌డిటి సంస్థ ఆధ్వర్యంలో బాలికల దినోత్సవం

యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం ప్రభుత్వ పాఠశాల యందు బుధవారం బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. బాలికలు, సమాజంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు అనే అంశంపై రాత పరీక్ష నిర్వహించారు. విశేష ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో యాడికి సిఐ ఈరన్న, సంస్థ తరుపున రీజినల్ డైరెక్టర్ లక్ష్మణరావు, అనంతపురం నుండి దాదా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగన్న, తాడిపత్రి ఏరియా, ఏటీఎల్, లలిత, ఆర్డిటి కోఆర్డినేటర్లు అంజినేయులు, నాగప్ప, పార్వతి పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపై అవగాహన

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలోని పైపల్లి గ్రామంలో డాక్టర్ ముని చంద్రిక అద్వర్యములో పౌష్టికాహారము , సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వ్యాదులపట్ల ఎవరు నిర్లక్ష్యం చేయరాదని, ఆరోగ్యము వెంటనే వైద్యులను సంప్రదించవలెనని తెలిపారు. వ్యక్తి గత శుభ్రత, పరిసరాలు శుభ్రత పాటించి, పౌష్టికాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని తెలిపారు. డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండ ఉండాలని అవగాహన కల్పించి, దోమ పుట్ట కూడదు, కుట్ట కూడదు, చిన్నదోమ పెను ప్రమాదమని దోమతెరలు వాడండి, దోమకాటు పెను ప్రమాదమని,నీటి నిల్వలు దోమలకు ఆవాసాలని, వేపాకు పొగ దోమలుకు సెగ అనీ తెలిపారు .మలేరియా, డెంగ్యూను దూరంపెట్టండని . ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం, సాగించాలని, వ్యాయామామం చేయడం వలన శారీరక ఉల్లాసం, మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా ఉండి సంతోషకరమైన జీవనం



కొనసాగించాలనికోరారు. 104 సేవలను సద్వినియోగం చేసుకోవా లని కోరారు .ఈ కార్యక్రమంలో సిహెచ్ నగేష్, సూపర్ వైజర్లు వెంకటరమణ, చంద్రకళ, ఎం ఎల్ హెచ్ పిలు లక్ష్మీ నారాయణమ్మ, ఆరోగ్య కార్యకర్త నాగ జ్యోతి, ఆశా వర్కర్లు జ్యోతి,లక్ష్మీదేవి 104 సిబ్బంది లక్ష్మీపతి,మోహన్ పాల్గొన్నారు.

# కన్నుల పండువగా కొట్నూరులో వాల్మీకి జయంతి వేడుకలు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో కొట్నూరు గ్రామంలో బుధవారం వైభవముగా శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు జ్యోతులతో ఊరేగింపులో పాల్గొన్నారు. మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తాదులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పి ఏ బాలాజీ, టిడిపి రాష్ట్ర నాయకులు బే వనహల్లి ఆనంద్, కౌన్సిలర్ డిఇ రమేష్, లాయర్ శివశంకర్, ఆకుల సూరి, లోకేష్, వై టి పి శీనా, ఒకటో వార్డు ఇంచార్జ్ చంద్రశేఖర్, వెంకటరమణప్ప, ఎన్.బి.కె రాజు, వాల్మీకి ప్రెసిడెంట్ సోమశేఖర్, వేణు, నంజుండ, వాల్మీకి యువత, మహిళలు వాల్మీకి సంఘం నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఆంక్షలు లేకుండా నిరుద్యోగ భృతి ఇవ్వాల్సిందే

**– ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఎటువంటి ఆంక్షలు లేకుండా నిరుద్యోగ భృతి రూ. 3,000 రూపాయలు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటికి ఏడు క్యాబినెట్ సమావేశాల్లోనూ నిరుద్యోగ సమస్యపై చర్చించక పోవడం బాధాకరమని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్ )రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు విమర్శించారు. బుధవారం నగరంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లోని పత్రికా విలేకరుల సమావేశంలో రాజేంద్ర బాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరుద్యోగ యువకులు అందరికీ నెలకి మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారని అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్న సుమారు ఏడు సార్లు క్యాబినెట్ సమావేశా లు నిర్వహించిన నిరుద్యోగ సమస్య గురించి చర్చించలేదనీ, నిరుద్యోగ భృతి పై విధివిధానాలు ప్రకటించలేదని ఒకపక్క సోషల్ మీడియాలో నిరుద్యోగ భృతి కి ఆంక్షలు అంటూ వార్తలు వీర విహారం చేస్తూ ఉంటే నిరుద్యోగులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల ముప్పై అయిదు




వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఎప్పుడు ప్రకటిస్తారో తెలియక నిరుద్యోగులు ఆవేదన చెందుతున్నారని మెగా డీఎస్సీ పేపర్ లకే పరిమితమైందని విమర్శించారు. . జిల్లా కార్యదర్శి జి.సంతోష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికలు సమయంలో వాలంటీర్లకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ,2.60 లక్షల మంది వాలంటీర్లకు న్యాయం చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, బకాయిపడ్డ గౌరవ వేతనం ఇవ్వాలని,10 వేల గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.ఆనంద్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.కుల్లాయి స్వామి జిల్లా సహాయ కార్యదర్శులు ఎం.శ్రీనాథ ఏ.ధను జయ నగర అధ్యక్షుడు శ్రీనివాస్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటలను పరిశీలించిన

# ఉమ్మడి జిల్లాల ప్రకృతి వ్యవసాయ అధికారులు

మడకశిర, మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా రైతులు సాగుచేసిన నాన్ బీటీ పత్తి పంటలను డి పి ఎం లక్ష్మా నాయక్ ఆదేశాల మేరకు బుధవారం ఉమ్మడి జిల్లాల ప్రకృతి వ్యవసాయ అధికారులు



సందర్శించారు. మండల పరిధిలోని ఆమిదాల గోంది, జిల్లేడు గుంట, బుడ్డయ్యపాలెం, ఆర్ అనంతపురం గ్రామాలలో వారు సందర్శిం చారు.. రైతులు ప్రధాన పంటలో అంతర పంటలు వేసుకొని రెట్టింపు ఆదాయం రైతులు ఆర్జించాలన్నారు. అనంతరం డివిజన్ ఇంచార్జ్ రమేష్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో భాగంగా రైతులు రజని, విశ్వనాథ్, అశ్వత్థ నారాయణరెడ్డి, రవి ప్రకృతి వ్యవసాయంలో సాగు చేస్తున్న నాన్ బీటీ పత్తి పంటలో అంతర పంటలుగా కంది, అలసంద, ఆముదం, బెండ రైతులు సాగు చేశారని, పంటలకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం ద్వారా ఎకరాకు పది క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడి వచ్చిందని ఆయన అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ప్రకృతి వ్యవసాయ అధికారులు, ఎంటిఎల్ రంగనాయకులు, మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణాభివృద్ధికి తోడ్పాటునందించండి : ఈఓ

పామిడి, మేజర్ న్యూస్ : సెకండ్ బాంబేగా పేరుగాంచిన పామిడి పట్టణాభివృద్ధికి ప్రజలు తోడ్పాటునందిం చాలని ఈఓ గోపాల్ పేర్కొన్నారు. పట్టణంలోని బీసీసీ రోడ్డుపై ఆక్రమణల తొలగిం పునకు ఈఓ గోపాల్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీసీసీ రోడ్డుకు ఇరువైపులా దుకాణాల ముందు గల షెడ్లు, ఆ షెడ్ల ముందుగల తోపుడుబండ్లు వల్ల రోడ్డు పూర్తిగా కుచించుకుపోయిందన్నారు. వాహనాల రాకపోక లకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ట్రాఫిక్ ఏర్పడి సమస్యాత్మకంగా ఉందన్నారు. పెన్నానది ఒడ్డున భోగేశ్వరస్వామి తోరణం నుంచి కొండాపురం రోడ్డు సర్కిల్ వరకూ రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే ఖాళీ స్థలాల్లో ఆయాయజమానులు నీరు నిలువకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఖాళీ ప్లాట్లల్లో నీరు నిలవడం వల్ల దోమలు వ్యాప్తి చెంది సీజనల్ వ్యాధులు వ్యాపిస్తా యన్నారు. స్థలం యజమానులు ఎవరికి వారు స్వచ్ఛంధంగా ఆయా స్థలాల్లో మట్టిని తరలించుకొని నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతే నోటీసులు జారీ అపరాధ రుసుం విధించడం జరుగుతుందని హితువు పలికారు. ప్రజలు చెత్తను కాలువల్లోకి వేయకుండా ఇంటి వద్దకు వచ్చే చెత్తబండ్లలోకి వేయా లన్నారు. కాలుల్లోకి వేస్తే డ్రైనేజీ నీరు రోడ్డుపై పారి అపరిశుభ్రంగా ఉంటుందని, ప్రజలు అనారోగ్యాలకు గురవుతారని సూచించారు. ప్రజలు కూడా పట్టణ అభివృద్ధికి సహకరించి భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.

# పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం పరిధిలో ఎస్ టి యు జిల్లా కార్యవర్గ సభ్యులు బుధవారం మండలంలోని బుచ్చయ్య గారి పల్లి, గూనిపల్లి, సిద్ధరాంపురం కొత్తకోట ,మారాల మొదలైన పాఠశాలలను పరిశీలించి ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకుని సభ్యత్వం నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్ మాట్లాడుతూ సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పిఆర్సి బకాయిలు, డిఏ బకాయిలు, సంపాదిత సెలవులు బకాయిలు ,పిఎఫ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నెల వారి పదోన్నతులు చేపట్టాలని ,ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్లు హనుమంతు, సామకోటి మల్లికార్జున ,రామచంద్ర రాజు మరియు మండల కమిటీ సభ్యులు గోపాల్ ,రామాంజనేయులు, క్రిష్టప్ప తదితరులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు

# లేపాక్షి దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి కృషి చేస్తాం

లేపాక్షి, మేజర్ న్యూస్ : పంచాయతీ ఆవరణంలో నూతనంగా నిర్మిస్తున్న లేపాక్షి దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని టిడిపి మండల కన్వీనర్ ఈ జయప్ప మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం టిడిపి కన్వీనర్ పుట్టినరోజు కావడంతో ఘనంగా సన్మానించిన జర్నలిస్టులకు మీరు చేపడుతున్న నిర్మాణానికి తన వంతు పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ ఆయన నివాసంలో కలిసిన జర్నలిస్టులకు నిర్మాణానికి 50 వేల 116 రూపాయలను కమిటీ సభ్యులకు అందజేశారు. దీనితోపాటు నిర్మాణం సమయంలో అండగా ఉంటూ వస్తు సామాగ్రి అందజేసి నిర్మాణాన్ని పూర్తి దిశగా తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అనంతరం వారికి నిర్మాణ కమిటీ సభ్యులు పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు.



# ఛీప్ పాపులారిటి కోసమే గోరంట్ల మాధవ్ చిల్లర మాటలు

**– సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఛీప్ పాపులారిటి కోసమే మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ మీడియా సమావేశాల్లోనే ముఖ్యమంత్రి స్థాయి నాయకులపై చిల్లర మాటలు, బూతు వ్యాఖ్యలు చేస్తున్నారని, అతని మాటలతో సొంత సామాజిక వర్గానికి చెడ్డపేరు తేస్తున్నాడని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్ బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఇటీవలగోరంట్ల మాధవ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులపై చేసిన అనుచిత, బూతు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గోరంట్ల మాదవ్ పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరు ఉన్న సమయంలో ఎంపీ జెసి దివాకర రెడ్డి పై మీసం దూవి పెద్ద పోటుగాడ వై నావనుకుం టున్నావా? నీ మాటలు, వ్యవహార శైలిని ప్రతి ఒక్కరు నిన్ను ఛీ, ఛీ కొడుతున్నారని, ఈ విషయాన్ని గుర్తించుకోవాలని జగదీష్ హితవు పలికారు. ముఖ్యమంత్రి స్థాయి ప్రజాప్రతినిధులను లోఫర్, డాఫర్ అని సంబోదిస్తావా? అని ప్రశ్నించారు. గత ఐదు సంవత్సరాలు వైసీపీ పాలనలో మీ ముఖ్యమంత్రి జగన్ విధానాలపై ఎదెరిపి లేకుండా,ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడామని, అయినా ఎప్పుడు నీలా దుర్మార్గమైన భాషను మేము వాడ లేదన్నారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు నాయకులు మాట్లాడే బాష హుం దాగా ఉడాలని, అన్‌పార్ల మెంటరీ ల్యాంగ్వేజ్‌లో వ్యాఖ్యలు చేస్తే, వెంటనే వాటిని సుమోటోగా స్వీకరించి పోలీసులు కేసులు బనాయించి, కట్టడి చేయుటకు న్యాయస్థానం, పోలీసులు ప్రయత్నించాలని జగదీష్ కోరారు. ఇలాంటి వ్యక్తులు ఏస్థాయిలో ఉన్నా రౌడీషీట్లు ఓపన్ చేయాలన్నారు. మాధవ్‌పై ఆ పార్టీ నాయకులైనా నా చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయ నాయకులంటే చిల్లర రౌడీలు కాదని, అనే భావన ప్రజలలో కలగాలంటే మంచి భాష, హుందాగా ఉండాలని, మాధవ్ తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పాలని జగదీష్ డిమాండ్ చేశారు.



# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

## వృత్తిలోనే కాదు మరణంలోను వీడని స్నేహబంధం



శింగనమల, మేజర్ న్యూస్ :శింగనమల మండలం పోతురాజుకాలువ గ్రామ సమీపంలో బైక్ ను ఢీ కొన్న టిప్పర్ బైకును అతివేగంగా ఢీకొనడంతో బైకులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.సంఘటన స్థలాన్ని శింగనమల సీఐ కౌలుట్లయ్య, ఎస్సై శరత్ చంద్ర పరిశీలించారు. మండలంలోని సోదనపల్లి గ్రామానికి చెందిన నాగేశ్వర్ రెడ్డి(54),వెంకట రమణ(52)ఇద్దరు మృతి చెందడం జరిగింది.జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలియజేశారు.అయితే మృతి చెందిన నాగేశ్వర్ రెడ్డి,వెంకట రమణ సోదనపల్లి గ్రామస్థులు స్నేహితులు వారు డ్రిప్ ఇరిగేషన్ పనిచేసుకుంటూ జీవనం సాగించేవారు.వారు స్నేహితులతో పాటు పనిలోను కలిసి పనిచేసుకుంటూ మరణంలో వీడని స్నేహబంధంలాగా వారిద్దరు ఒకేసారి మృతిచెందారు.దీంతో సోదనపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**– జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి**




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 105 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈనెల 31న అనంతపురము జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని కార్మిక వర్గానికి ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ అధ్యక్షత జరిగింది. ముఖ్య అతిథిగా రాజారెడ్డి హాజరై మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఆవిర్భవించిన ఏఐటీయూసీ స్వాతంత్ర్యం అనంతరం కార్మిక, ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలు సాధించిందని రాజారెడ్డి కొనియాడారు. ఎక్కడ కార్మికులకు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమస్య వచ్చినా వారి హక్కులు, డిమాండ్ల సాధన కోసం ముందుండి ఏఐటీయూసీ పోరాడుతుందని ఆయన తెలిపారు. వంద సంవత్సరాల కలిగిన మన యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని జిలా లోని అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు అక్టోబర్ 31న ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా నిర్వహించాలని రాజారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణుడు, ఆఫీస్ బేరర్లు గోవిందు,చిరంజీవి,నాగవేణి,శ్రీనివాసులు,రాజు పాల్గొన్నారు.

# జగన్ మాటలు ప్రజలెవ్వరూ నమ్మరు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : గత ఐదేళ్ల హాయంలో మహిళలపై జరిగిన అఘాయిత్యాలపై నోరు మెదపకుండా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగునెలల్లో వైసీపీ అధినేత జగన్ దెయ్యాలు వేదాలు వల్లించినట్లు వ్యాఖ్యలు చేయడాన్ని ప్రజలు నమ్మరని టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్ జగన్ ప్రస్తుతం పరామర్శల పేరుతో చేస్తున్న రాజకీయాలను ప్రజలు నమ్మరని, గత ఐదేళ్ళు రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చిన జగన్.. ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. శవరాజకీయాలు జగన్‌కు కొత్త కాదని, వైసీపీ హాయంలో 30 వేల మహిళలు మాయమైతే ఎందుకు నోరు విప్పలేదో సమాధానం చెప్పాలన్నారు. కూటమి ప్రభుత్వంపై మాట్లాడే అర్హత వైఎస్ జగన్‌కు లేదని స్వామిదాస్ విమర్శించారు.

# గాయపడిన హార్టికల్చర్ అసిస్టెంట్



తలుపుల, మేజర్ న్యూస్ : తలుపుల సచివాలయం -2 నందు విధులు నిర్వహిస్తున్న హార్టికల్చర్ అసిస్టెంట్ ఎం.నిహారిక విధులలో భాగంగా గంజివారిపల్లె నుండి తలుపులకు వస్తుండగా రోడ్డు ప్రమాదంలో మార్గమధ్యంలో గాయపడ్డారు. గాయపడిన హార్టికల్చర్ అసిస్టెంట్ ను స్థానిక ఆసుపత్రికి తరలించారు. నిహారికకు కంటి కింద భాగం, తలమీద తీవ్ర గాయాలు కావడంతో అనంతపురం కు తరలించారు.

# పశువైద్య ఆసుపత్రిని వేరే కార్యాలయాలకు కేటాయించకండి

**– రైతు సంఘం నాయకులు**



హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని పెనుగొండ రోడ్ లో ఉన్న పశు వైద్యశాలను ఇతర కార్యాలయాలకు కేటాయించకూడదని హిందూపురం నియోజకవర్గ రైతు సంఘం నాయకులు పేర్కొన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం విలేకరుల సమావేశంలో సంఘం నాయకులు మాట్లాడుతూ పెనుగొండ రోడ్ లో ఉన్న పశు వైద్యశాల ను కోర్టుకు కేటాయించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రైతులకు అన్యాయం చేయకూడదని ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పాడి పశువులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని అదే స్ఫూర్తితో కుమారుడైన బాలకృష్ణ ఎంతో సుందరంగా పశువుల ఆసుపత్రిని నిర్మించారని జిల్లా స్థాయిలో ఇక్కడ డాక్టర్లు జూనియర్ డాక్టర్లకు ట్రైనింగ్ సెంటర్ గా కూడా ఏర్పాటు చేసే క్రమంలో వేరే కార్యాలయాలకు కేటాయించకూడదని విజ్ఞప్తి చేశారు. అలాగే జరిగితే నియోజకవర్గం రైతులు ధర్నాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు వెనుకాడేది లేదని అన్నారు .పశువుల ఆసుపత్రి వద్ద కోర్టు ఉంటే అక్కడికి వచ్చే న్యాయవాదులు ఇతరత్రా ప్రజల తో ఆసుపత్రికి అంతరాయం కలుగుతుందని దీన్ని దృష్టిలో ఉంచుకొని పశువుల ఆసుపత్రి గానే ఉండేవిధంగా న్యాయం చేయాలని ఎమ్మెల్యే బాలకృష్ణ కు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టు రైతు సంఘం అధ్యక్షులు జయరాం రెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిద్దారెడ్డి, లేపాక్షి , పరిగి చిలమత్తూరు నుంచి వచ్చిన రైతులు ఆదినారాయణప్ప, నరసింహారెడ్డి ,నవీన్ తదితర రైతులు పాల్గొన్నారు.

# చియ్యేడు, పూలకుంట గ్రామాల్లో పొలం పిలుస్తోంది

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం చియ్యేడు, పూలకుంట గ్రామాలల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారిణి జె.శశికళ రైతులు సాగు చేసిన వేరుశెనగ, కందిపంటలో మంచి దిగుబడి రావడానికి, తెగుళ్లు నివారణకు ఎలాంటి మందులు పిచికారి చేయాలి అనే అంశాలపై క్షుణ్ణంగా సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం రైతులకు మట్టి పరీక్ష ఫలితాల కార్డులను, కౌలు రైతు కార్డులను వ్యవసాయాధికారిణి శశికళ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మురళీకృష్ణ, అలేఖ్య, రైతు సేవ కేంద్రం సహాయకులు శ్రావణి, కవిత తదితరులు పాల్గొన్నారు.




# ఎంపీ అంబికాపై అసత్య ఆరోపణలుచేస్తే సహించం..

**– వాల్మీకి మహా సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు బోయ అనిల్ కుమార్**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ప్రజల గళాన్ని పార్లమెంటులో వినిపిస్తూ అందరివాడుగా మన్ననలు పొందిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణపై అనవసర ఆరోపణలు అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించే ప్రసక్తే లేదని వాల్మీకి మహాసమాజ్ రాష్ట్ర అధ్యక్షులు బోయ అనిల్ కుమార్ అన్నారు. అనంతపురం అభివృద్ధి కోసం ఆయన ఎంతో పరితపిస్తున్నారని, ఆయన ప్రత్యేక చొరవ కారణంగా గుంతకల్లు బెంగళూరు ప్యాసింజర్ రైలు పునరుద్ధరణ జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీలోని కేంద్ర మంత్రులను కలుస్తున్నారని, అలాంటి బడుగు బలహీన వర్గానికి చెందిన అంబికా లక్ష్మీనారాయణపై మరోసారి ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రతిఘటిస్తామని బోయ అనిల్ కుమార్ హెచ్చరించారు.

# జిల్లాలో తొలగించిన వివోఏలను యథావిధిగా విధులలోకి తీసుకోవాలి - సిఐటియు

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా వ్యాప్తంగా వివోఏలుగా విధులు నిర్వహిస్తున్న వారికి రాజకీయ వేధింపులు ఆపాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా 9 మండలాల నుంచి 83 మంది యానిమేటర్స్ కు అనుమతులు ఏడిదే నిధుల నుంచి తొలగించరాదని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. యధావిధిగా వీరందరినీ కొనసాగించాలని ఉత్తర్వులను ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ వద్దకు హాజరై హైకోర్టు ఇచ్చిన ఆర్టికల్ 226 ప్రకారం కంటిన్యూషన్ ఆర్డర్ కాపీని పిడికి సమర్పించడం జరిగిందని తెలిపారు. సుమారు 20 సంవత్సరాలకు పైగా ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారదులుగా ఉండి సేవలందించిన వివోఏ లను ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే జిల్లాలో సుమారు 400 మందికి పైగా రాజకీయ వేధింపులు అధికారులు తొలిగింపులతో అనేకమంది కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. ఇందులో అనేకమంది ఒంటరి మహిళలు వికలాంగులు కూడా ఉన్నారని కనికరం లేకుండా తొలగించడం బాధాకరమన్నారు. వీరందరు అనేకసార్లు రాజకీయ నాయకులను అధికారులను ప్రాదేయపడినప్పటికీ ఫలితం లేకపోవడంతోనే గౌరవ హైకోర్టును ఆశ్రయించడంతో అక్రమ తొలగింపులకు వ్యతిరేకంగా వీరిని మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని గౌరవ హైకోర్టు కంటిన్యూషన్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో ఆర్డర్ కాపీ వచ్చిన



మండలాల్లో ఉన్న వారు గోరంట్ల 20, కొత్తచెరువు 06, బుక్కపట్నం 12, నల్లమడ 13, ఆమడగూరు 06, ధర్మవరం 06, బత్తలపల్లి 1, తాడిమర్రి 10, పుట్టపర్తి 09, మొత్తం 83 మందికి సంబంధించిన కంటిన్యూషన్ ఆర్డర్ కాపీలను పీ డీ కి ఇచ్చామన్నారు. వీరందరినీ యధా విధంగా పనిలో కొనసాగించడానికి తగు చర్యలు తీసుకోవాలని, గ్రామ సంఘాల తీర్మానాలను సభ్యులకు తెలియకుండానే కొంతమంది అధికారులు అత్యుత్సాహంతో ముందుకు పోవడాన్ని కూడా ఒక వారం రోజులపాటు ఆపాలని విజ్ఞప్తి చేశారు. వీటిపై పీడీ స్పందిస్తూ మీరు ఇచ్చిన ఆర్డర్ కాపీల ప్రకారం ఆయా మండలాల ఏపీఎంలకు తెలియజేసి అక్రమ తీర్మానాలు చేయకుండా ఆపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగేనాయక్, సుజాత, రామాంజనమ్మ, అశ్విని, వెంకటరాముడు, వాసు నాయక్ చంద్రకళ, భార్గవి, హక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అకాల వర్షాలతో జిల్లాలో తీవ్రంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలో సోమవారం రాత్రి కుండపోత వర్షం పడడంతో జిల్లాలో రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా నష్టపోవడం జరిగిందని, ప్రధానంగా వరి వేరుశనగ, మొక్కజొన్న, జొన్న ,అరటి ,చీని ,మిరప, మామిడి ,కళింగర ,కర్బూజ, దానిమ్మ పంటలు దెబ్బతిన్నాయన్నారు.ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న నిబంధనలు ప్రకారం కాకుండా ప్రభుత్వం ప్రకటించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఆధారంగా షరతులు లేకుండా పంట నష్ణపరిహారం ఇవ్వాలని, పంటల బీమా పరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గత సంవత్సరం 2023 ఖరీఫ్ రబీ లో అతివృష్టి అనావృష్టి వల్ల నష్టపోయిన రైతాంగానికి పంటల బీమా ప్రకటించాలన్నారు.జిల్లాలో ఉన్న చెరువులకు మరమ్మతులు చేయడానికి చర్యలు తీసుకోవడంలో గత పాలకులు నిర్లక్ష్యం వహించారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం జిల్లాలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగానికి పంట నష్ట పరిహారం ఇచ్చి చెరువులు కాలువలు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో చెరువులు చెక్ డ్యామ్ లలో నీరు నిల్వ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొని జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కమిటి డిమాండ్ చేస్తోందని ఆయన తెలిపారు.

# మాకు న్యాయం చేయాలి

## - మా తమ్ముడి మరణానికి కారణమైన వారిపై చర్యలు చేపట్టాలి



కదిరి, మేజర్ న్యూస్ : గత నెల 27 న ఆత్మ హత్య చేసుకున్న ఉదయ్ కుటుంబానికి న్యాయం చేయాలని అలాగే బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని మాకు న్యాయం చేయాలంటూ సభ్యులు డిమాండ్ చేశారు. మృతుడి సోదరుడు శ్రీనాథ్, మాల మహానాడు నాయ కులు బుధవారం పట్టణంలోని కదిరి రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట ఉదయ్ కుమార్ మరణానికి కారణమైన వారిని వెంటనే అరెస్టు చేయాలంటే డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. మృతుడి అన్న శ్రీనాథ్ మాట్లా డుతూ పోలీసులు వేధింపులు తాళలేక గత నెల 27న కదిరి రూరల్ మండలం ఎర్రదొడ్డి గ్రామానికి చెందిన తన సోదరుడు ఉదయ్ చెట్టుకి ఉరివేసుకొని బలవన్మరణం కి పాల్ప డ్డారన్నారు. మృతుడు తన బలవన్మరణం కి అప్పటి రూరల్ సీఐ గా పనిచేసిన తమ్మిశెట్టి మధు రూరల్ పోలీసులు, తెలంగాణ సిద్దిపేట సీఐ శ్రీనివా సులు వారి సిబ్బంది కారణమని వారి వేధిం పులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడ్డారని, సూసైడ్ నోట్ రాసి అలాగే సెల్ ఫోన్ లో సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్యకు పాల్ప డ్డాడన్నారు. అప్పట్లో రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణ అధికారిగా పెనుకొండ డీఎస్పీ నీ నియమించారు.డీఎస్పీ విచారణలో భాగం గా మా గ్రామానికి వచ్చి కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తు లను విచారించారు. అలాగే మృతుడి ఫోన్ ఫోన్, మృతుడి సోదరుడు కేశవయ్య ఫోన్ సీజ్ చేసినట్లు మృతుడి సోదరుడు చెప్పారు. అప్పటి నుండి నేటి వరకు దర్యాప్తు ఏమైందో తెలియదని వాపోయారు. కేసు స్థితి గతులు పై పలు మార్లు పోలీసులను అడిగినప్పటికి వారి నుండి సరైన సమా ధానం రాలేదన్నారు. అలాగే పోస్టుమార్టం కి సంబంధించిన రిపోర్ట్ అడిగిన పోలీసులు ఇవ్వకుండా ఈరోజు రేపు అంటూ కాల యాపన చేస్తున్నారని, మృతుడి సోదరుడు ఆరోపించారు.పోలీసులు ఇప్పటికైనా ఉదయ్ మృతికి కారకులైన వారిని వెంటనే శిక్షించి తమ కు న్యాయం చేయా లని కుటుంబ సభ్యు లు డిమాండ్ చేశారు . కార్యక్రమంలో మాల మహానాడు సంఘ నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా లేపాక్షి టిడిపి మండల కన్వీనర్ జన్మదిన వేడుకలు

**హిందూపురం మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య లేపాక్షి టిడిపి మండల కన్వీనర్ ఈడిగ జయప్ప జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా లేపాక్షి మండల వ్యాప్తంగా ఉన్న 12 గ్రామ పంచాయతీల నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు, బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జులు, తెలుగుదేశం పార్టీ ప్రస్తుత ,మాజీ ఎంపీటీసీలు సర్పంచులు పెద్ద ఎత్తున లేపాక్షి లోని జయప స్వగృహంలో పాల్గొని బాణా సంచాలను పేల్చి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మండల కన్వీనర్ జయప్ప కు పూలమాలలతో, పుష్పగుచ్చాలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన ఏర్పాటు చేసిన విందును ఆరగించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లేపాక్షి మండలంలో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించడానికి నిరంతర కృషిచేసి, నాయకులను కార్యకర్తలను ఏకధాటిపైకి తెచ్చి ప్రతి గ్రామ పంచాయతీ లోనూ పార్టీ ఎజెండాను ప్రతి ఇంటికి చేర్చిన వ్యక్తి జయప్ప అని కొనియాడారు. అదేవిధంగా గతంలో లేపాక్షి సర్పంచిగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని అదేవిధంగా లేపాక్షి ఉత్సవాల్లో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు తోడుగా ఉంటూ లేపాక్షి అభివృద్ధికి తోడ్పడడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా ప్రజా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాన్ని చూపే విధంగా ముందుకు వెళ్తున్నారన్నారు. అనంతరం జయప్ప మాట్లాడుతూ ఎంతమంది మధ్యలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరమని ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా పార్టీకి విధేయులైన నాయకులు ,కార్యకర్తలు నిరంతర కృషి వల్లే లేపాక్షి



మండలంలో అత్యధిక మెజారిటీని సాధించడం జరిగిందన్నారు. ఏ ఒక్కరికి ఏ కష్టం వచ్చినా మన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకు వెళ్ళగానే వెంటనే దాన్ని పరిష్కరించే దిశగా ఆయన మాకు ఇచ్చే ఆదేశాలను మేము నిర్వర్తిస్తామన్నారు. ఎల్లవేళలా మాకు సహకరిస్తున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నేలకొరిగిన విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు చేపట్టండి

తాడిపత్రి మేయర్ న్యూస్:పుట్లూరు మండలం సాలవేముల గ్రామ సమీపాన ఉన్నటువంటి విద్యుత్ స్తంభం నేలకొరగడం జరిగినది. పొలం పనులకు అటుగా వెళుతున్న రైతులు రైతు కూలీలు ఆ విద్యుత్ తీగలను చూసి భయబ్రాంతులకు గురవుతున్నారని వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి మర్మతులు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే సమస్యని వెంటనే స్పందించాలని రైతు సంఘం మండల కార్యదర్శి యస్.గోపాల యాదవ్, మండల గౌరవ అధ్యక్షుడు టి బాలగురయ్య , చిన్ని కృష్ణుడు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్న కుళ్లాయప్ప, మండల నాయకులుగోపాలకృష్ణ, ఓబులరెడ్డి అంకిరెడ్డి, నాగ, పుల్లయ్య, ఓబులేసు, గ్రామస్తులు రైతులు రైతు కూలీలు కోరారు.



# పుట్టపర్తిలో అక్రమ దుకాణాలు తొలగింపు..

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలను మున్సిపల్ అధికారులు తొలగించారు. బుధవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద, సానిటరీ ఇన్స్పెక్టర్ శివయ్య సిబ్బందితో కలిసి వెళ్లి పరివాహక ప్రాంతంలో నదీ తీరం వెంబడి అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించి, అక్కడ పెరిగిన పిచ్చి మొక్కలను సైతం శుభ్రం చేయించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి దేశ విదేశాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున వస్తుంటారని పుట్టపర్తి పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. అలాగే ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఎవరైనా చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో



అక్రమంగా దుకాణాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.